విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిట్యాల పట్టణంలో గల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి పి సైదా నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించిన పోటీలలో పునర్పాదక ఇంధన వనరులు అనే అంశం మీద నిర్వహించారు. అనంతరం ఈ పోటీ లో ప్రతిభ చూపిన న్యూ లిటిల్ ఫ్లవర్ టీ సహస్రరెడ్డి, ప్రథమ బహుమతి, గ్రీన్ గ్రో పాఠశాల విద్యార్థి బి.తరుణిద్వితీయ బహుమతి, వెలిమినేడు పాఠశాలకు తృతీయ బహుమతి చెందిన ఎస్.శివ కార్తీక్ గెలుపొందారు.వీరికి చిట్యాల జిల్లా పరిషత్ ప్రాధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవితో కలిసి ఎంఈఓ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాసులు, ఆర్.జయకాంత్,జి.జాన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ జట్ల ఎంపిక



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈనెల 7, 8, 9 తేదీల్లో జగిత్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్‌బాల్ మహిళా క్రీడా పోటీలకు, డిసెంబర్ 13, 14, 15 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో రాష్ట్ర స్థాయి సీనియర్ పురుష బేస్‌బాల్ క్రీడా పోటీలు జరగనున్నందున పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నల్లగొండ జిల్లా పురుష మహిళ జట్ల ఎంపిక చేసినట్లు బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్‌లు ఆదివారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సెలక్షన్స్‌కు నల్లగొండ జిల్లా నలుమూలల నుంచి 180 మంది పురుష, మహిళా క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. కాగా ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డిలు హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటరత్నం, బి.వెంకటరత్నం, మద్దె వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌యాదవ్, ఉస్మాన్ షేక్, జోజి, సుజాత, సునీత, నాగమణి, మంజుల, సంతోష పాల్గొన్నారు.

సిగ్నల్ పడింది... వాహనం ఆపేదెక్కడ..?

- శాఖల సమన్వయ లోపం... జీబ్రా గీతాలకు లభించని మోక్షం ?
- ఫ్రీ లెఫ్ట్‌కు దారేది?
- సూర్యాపేటలో.. దిష్టిబొమ్మల్లా సిగ్నల్ లైట్లు
- ఇబ్బంది పడుతున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రమాదాలు అరికట్టేందుకు, పాదచారులు సునాయాసంగా రోడ్డు దాటే విధంగా నూతన సాంకేతిక విజ్ఞానంతో నల్లగొండ పట్టణంలో ఇటీవల కాలంలో ముఖ్య కూడళ్ల వద్ద సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆరేండ్ల కింద సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారు. సిగ్నల్ లైట్లు వద్ద సీసీ కెమెరాలు సైతం బిగించారు.దీంతో వాహనదారులు సిగ్నల్ లైట్ పడగానే వాహనాలను రోడ్డుపైన నిలిపిస్తున్నారు.



సిగ్నల్ పడింది... వాహనం ఆపేదెక్కడ..?

రోడ్డు నిబంధనలను పాటిస్తూ రోడ్డుపై ఏర్పాటు చేసిన సిగ్నల్‌లైట్లు అనుసరిస్తూ వాహనదారులు ఎరుపు రంగు లైట్ వెలగగానే రోడ్డుపై వాహనం ఎక్కడ నిలపాలన్నదే అసలు సమస్య. నల్లగొండ పట్టణంలోని ప్రధాన కూడలలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారు.ఈ లైట్లతో పాటు సిగ్నల్ లైట్‌కు ఎంతదూరంలో వాహనాలను నిలపాలనే నిబంధనను నేటి వరకు పోలీస్ శాఖ నిర్ధారించలేదు. ట్రాఫిక్‌లైన్స్ రూల్స్ జంప్ చేయడానికి వాహనదారులకు అనుకూలంగా మారింది.ఇదిలా ఉంటే రోడ్డుపై వాహనాలను నిలిపే క్రమంలో సిగ్నల్‌లైట్లు పడగానే వాహనాలు ఆపాల్సిన సమయాన్ని గమనిస్తూ సిగ్నల్ లైట్లకు ఎంత దూరంలో వాహనాలు నిలిపాలనే నిబంధన పాటించకపోవడంతో రోడ్డుపై ఎక్కడపడితే అక్కడే వాహనాలను నిలిపి వేస్తున్నారు. గ్రీన్‌సిగ్నల్ లైటు పడినప్పటికీ రోడ్డు దాటే ఇతర వాహనదారులకు అడ్డంగా వాహనాలు ఉంటున్నాయి. సిగ్నల్ లైట్లతో పాటు రహదారులపై జీబ్రాగీతలను ఏర్పాటు చేయాల్సి ఉండగా నేటికీ పోలీస్ శాఖ, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు గానీ స్పందించకపోవడంతో పాదచారులకు ఇబ్బందికరంగా మారింది. సిగ్నల్‌లైట్ పడ్డాయి వాహనాలు ఆపాము అంటూ రహదారి మధ్య వరకు వాహనాలను నిలిపిస్తున్నారు. కొందరైతే ఈ సిగ్నల్‌లైట్లు పట్టించుకోకుండా ముందుకు వెళ్ళిపోతున్నారు .

శాఖల సమన్వయ. లోపం... జీబ్రా గీతాలకు లభించని మోక్షం. ?

ట్రాఫిక్ సిగ్నల్‌లైట్లతోపాటు రహదారిపై పూర్తిస్థాయిలో వాహనాలు నిలిపిస్థలాన్ని, పాదాచారులు రోడ్డు దాటే విధంగా జీబ్రాగీతలను ఏర్పాటు చేయాల్సి ఉండగా. ఈ పని ఆర్ అండ్ బీ శాఖ చూసుకుంటుందని, లేదు పోలీస్ శాఖ సరిచేసుకుంటుందని రెండు శాఖల మధ్య సమన్వయలోపంతో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసి ఆరు మాసాల అవుతున్నప్పటికీ నేటికీ జీబ్రా గీతలకు మోక్షం లభించలేదు. రెండు మాసాల కింద అప్పటి కలెక్టర్ నారాయణరెడ్డి సారథ్యంలో ప్రమాద నివారణా వారోత్సవాలు చేస్తున్న క్రమంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పవర్‌పాయింట్ అవగాహనా సదస్సులో ట్రాఫిక్ పోలీసులు అధికారులు ఇట్టి విషయాన్ని చర్చించారు. అప్పటి కలెక్టర్ ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులకు ఆదేశించి వెంటనే జీబ్రాగీతలను ఏర్పాటు చేయాలన్నారు. కానీ నేట వరకు మోక్షం లభించలేదు

ఫ్రీ లెఫ్ట్‌కు దారేది?



ట్రాఫిక్ నిబంధనల ప్రకారం రోడ్డుపైన వెళుతున్న వాహనాలు సిగ్నల్‌లైట్లు పడినప్పటికీ ఎడమవైపుకు వెళ్లే వాహనాలకు ఫ్రీ లెఫ్ట్ దారిని ఏర్పాటు చేసి సునాయాసంగా వాహనాలు వెళ్ళే విధంగా సూచికలను తెలియపరుస్తూ రోడ్డుపై గీతలను ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ నల్లగొండ పట్టణంలో రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించకపోవడంతో ఫ్రీ లెఫ్ట్‌కు వెళ్లే వాహనదారులు సిగ్నల్ లైట్లు పడ్డప్పుడు ఇబ్బందిపడుతున్నారు. వాహనాలు అడ్డం దిడ్డంగా రోడ్డుపై నిలిపివేయడంతో ఫ్రీలెఫ్ట్‌కు వెళ్లేందుకు దారి ఉండడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సూర్యాపేటలో.. దిష్టిబొమ్మల్లా సిగ్నల్ లైట్లు

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆరేండ్ల కింద ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేశారు.ఏర్పాటుచేసిన కొన్ని నెలల తర్వాత సాంకేతిక లోపంతో అవి పని చేయడం లేదు.దీంతో పట్టణంలో ముఖ్య కూడళ్ల వద్ద ఏర్పాటుచేసిన సింగల్ లైట్లు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. సూర్యాపేటలో సైతం సిగ్నల్‌లైట్లు ఏర్పాటు చేసి జీబ్రాగీతలను ఫ్రీ లెఫ్ట్ మర్చిపోయారు.

ఇబ్బంది పడుతున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది..

పూర్తిస్థాయిలో సిగ్నల్ లైట్‌తో పాటు రోడ్డు నిబంధనలు పాటించకపోవడంతో ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్డుపై విధులు నిర్వహిస్తున్న పోలీస్‌సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాదచారులు రోడ్డు దాటే సమయంలో వాహనాలను నియంత్రించడం, ఫ్రీ లెఫ్ట్ వాహనాలను ఇబ్బంది లేకుండా పంపించడం పూర్తిస్థాయిలో సూచికలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి బలమైన పోరాటాలు

- నేటి నుంచి సీపీఎం జిల్లా 21వ మహాసభలు
- బహిరంగ సభ కు వేలాదిగా తరలిరావాలి
- విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. దీనికోసం మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు వేదిక కాబోతున్నాయని తెలిపారు. గత మూడేండ్ల కాలంలో ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించామని, పాదయాత్ర చేపట్టామని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రాజెక్టుల సందర్శన చేపట్టామని చెప్పారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వీటి పరిధిలో ఉన్న 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని కోరారు. ఎస్-ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని వెంటనే పూర్తి చేయాలని, మూసీ ప్రాజెక్ట్ పునరుద్ధరించాలని కోరారు. జిల్లాలో 17 మండలాలు పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలి దినాలు పెంచాలని రోజు కనీసం రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీని కోసం చట్టం చేయాలన్నారు. బడ్జెట్లో నిధులు పెంచాలని కోరారు. గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు ప్రజా ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి

నేడు మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) మహాప్రదర్శన భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సుమారు 10 నుంచి 15 వేల మందితో ఈ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. దీనికిగాను అని ఏర్పాటు పూర్తి చేశామన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి హాజరవుతున్నట్లు తెలిపారు, 3, 4 తేదీలలో స్థానిక బృందావన్ గార్డెన్‌లో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని సుమారు 600 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ నగర్లో ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 409 శాఖల మహాసభలను పూర్తి చేసుకుందామన్నారు. 4182 మందితో సభ్యత్వం కలిగి ఉందన్నారు. బహిరంగ సభకు అనువర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, శశిధర్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్ కమ్మంపాటి శంకర్, నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రేపటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

- మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో ఈ నెల 3 నుండి 9 వరకు విజయోత్సవాలు నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్‌ఎండీ యూసుఫ్ తెలిపారు. ఈ నెల 3నుండి 9 వరకు 6 రోజులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, తెలంగాణ అమర వీరుల స్తూపం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జాతీయ నాయకుల విగ్రహాలను విద్యుద్దీపాలతో అలంకరించనున్నట్టు తెలిపారు. పట్టణంలో 2కె రన్, మున్సిపల్ పనులు, మహిళాశక్తి యూనిట్ల ప్రారంభోత్సవం, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, పట్టణ ప్రముఖులు, ప్రముఖ నాయకులతో ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ, చెత్తా చెదారం తొలగించడం, ముగ్గుల పోటీలు, మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం, పబ్లిక్ టాయిలెట్స్, ప్రభుత్వ పాఠశాలలు, మత, చారిత్రాత్మక కట్టడాల, సంబంధ ప్రార్థన ప్రదేశాల వద్ద స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పారిశుధ్యం, పారిశుధ్య కార్మికులకు పీపీఇ కిట్లు, భద్రత సామాగ్రి పంపిణీ, మహిళా శక్తి కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజ్ చెక్కుల పంపిణీ, పారిశుధ్య కార్మికులకు సన్మానం, ఇందిరా మహిళా స్టాల్స్ ప్రదర్శన చేయనున్నారు ఆయన తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతా ఉన్నారు.

జడ్జి తేజస్వినికి ఘన సన్మానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వెలువడినటువంటి జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నూతన గంటి ఈశ్వర్ మంగ దంపతుల కుమార్తె తేజస్విని జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని భరత్ నగర్ కాలనీకి చెందిన పలువురు కాలనీవాసులు తేజస్విని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్న వయసులోనే తేజస్విని జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోల్ ముంతలపాడు మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ పంగ మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కొడిదాల వెంకటయ్య, కొడిదాల శ్రీను, ఈదయ్య, సాల్ రెడ్డి, ఆంజనేయులు, రవి తదితర మహిళలు అభినందించారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు



ఈనెల 2, 3, 4వ తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహించనున్న 21వ సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. రైతులు, కార్మికులు కొట్లాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాసే విధంగా బీజేపీ ప్రభుత్వ వ్యవహరిస్తున్నదన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచు పోషిస్తున్నాడని మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండజిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు అధిక నిధులను మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసా మూడు దపాలుగా అందించకుండా కాలయాపన చేయడంతో రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల వద్ద తెచ్చి అప్పుల పాలై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ ప్రభుత్వం రబీ సాగుకు పెట్టుబడి సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేయడం దారుణమన్నారు. రుణం కోసం ఎదురుచూస్తున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రైతుఖాతాలో రుణమాఫీ డబ్బులను జమ చేయాలని కోరారు.పంట నమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమశాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీసభ్యులు యసరాణి శ్రీను, గొసుకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజాపాలన ఉత్సవాలలో భాగంగా ఆదివారం విద్యా దినోత్సవ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మేకల నాగయ్య, మున్సిపల్‌చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పైళ్ళ కవిత మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పైళ్ల కవిత అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బచుపల్లి పద్మ గ్రామ శాఖ అధ్యక్షుడు పూల శ్రీకాంత్, సతీష మునిందర్ రావు,రాజేష్, నాగయ్య, శంకర్, రజిత, సైదులు, లింగయ్య, జానయ్య, సతీష్, సైదులు ఎండి యూసుఫ్ ఉన్నారు.

ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆదివారం స్థానిక మెయిన్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లచ్చిరెడ్డి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మెన్ కనుకు వెంకటనారాయణ, మూసీ ప్రాజెక్టు మాజీ చైర్మెన్ సాదుల నరసయ్య, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క రాంభానేష్ ముదిరాజ్, నాయకులు బండమీది నర్సింహా, గందాసిరి రామకృష్ణ, వనం చందర్‌రావు,దాసరి భిక్షపతి, నిదుర రమేష్,చెవ్వ ప్రవీణ్,చెవ్వ వెంకన్న, అంబటి నర్సయ్య పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో మహాలక్ష్మి కంటి ఆస్పత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల రెండున ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్షులు వంటల రామలింగం, కార్యదర్శి కందుల సోమయ్య తెలిపారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు.ఉచిత వైద్య శిబిరాన్ని రిటైర్డ్ ఉద్యోగులు, కంటి పరీక్షలు అవసరమైన వారు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి కనుకుల భిక్షంరెడ్డి, ప్రచార కార్యదర్శి శివకోటి ఆంజనేయులు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

స్వాములకు అన్న వితరణ

నవతెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రంలో మాలధారణ చేసిన స్వాములకు అజ్మీరా మాలు నాయక్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక కోదండ రామాలయంలో ఆదివారం ప్రత్యేక పూజల అనంతరం మాలు నాయక్ దంపతులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, ఆంజనేయ, శివ మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

నోముల నర్సింహయ్య విగ్రహానికి నివాళులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీ, నెహ్రూ పార్క్ నందు మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నోముల నర్సింహయ్య తనయుడు మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహయ్య సతీమణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వంటలపోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



హెచ్‌పీ, ఇండేన్, భారత్ గ్యాస్ ఏజెన్సీల ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణకాలనీ హరివిల్లు అపార్ట్‌మెంట్‌లో ఆదివారం మహిళలకు సురక్షిత గ్యాస్ వినియోగం, 1906 గ్యాస్ అత్యవసర నెంబర్ వినియోగం, వంటల పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌పీ గ్యాస్ డీలర్ ప్రతాప్ మాట్లాడుతూ మహిళలు సురక్షిత విధానంలో వంట చేయాలని, గ్యాస్ పైపు, రెగ్యులేటర్ తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు. గ్యాస్ స్టవ్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా మహిళలు సొంతంగా రిపేర్ చేసుకోవద్దని సూచించారు. ఏజెన్సీల సిబ్బంది వచ్చినప్పుడు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో 1906 నెంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. గ్యాస్‌ను ఏవిధంగా పొదుపు చేసుకోవాలనే అంశాలను వివరించడం జరిగిందన్నారు. కాగా వ్యాపారవేత్త గుడిపాటి నవీన్ సతీమణి గుడిపాటి అనిత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో గుడిపాటి నవీన్, నరేందర్, విజయ్‌కుమార్, భాగ్యలక్ష్మీ, పద్మ, మంజుల పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ డీఏలను చెల్లించి నూతన పిఆర్సి ను ప్రకటించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణ కాంత్ నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బానోత్ సైదులు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, జిల్లా నాయకులు భాషా నాయక్ హాజరై మాట్లాడారు. పెండింగ్ డీఏలను చెల్లించి నూతన పిఆర్సి ను ప్రకటించాలన్నారు. ప్రతి పాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. నూతనంగా ఏర్పడిన ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. భాషా పండిట్, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు అప్డేడ్ చేయాలన్నారు. వివిధ స్థాయిల్లో ఖాళీగా ఉన్న డిప్యూటీ డీఈవో, ఎంఈవో, హెచ్‌ఎం, ఎస్‌ఏ పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం సర్దుబాటు చేయాలని కోరారు. నిర్ణీత ప్రమాణాలకనుగుణంగా క్యాలెండర్ ను ప్రకటించి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు,సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి, త్రిపురారం, వేములపల్లి మండలాల నూతన కార్యవర్గానికి ఎన్నికల అధికారిగా తిరుపతి నాయక్ భాషా నాయక్ వ్యవహరించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మక్లా నాయక్, అరుణ,శంకర్, శ్రీనివాసరావు, బాలు నాయక్,గిరి నాయక్, విద్యాచందర్ నాయక్, రాంజీ, కపూర నాయక్, రాందాస్ నాయక్, బాబు నాయక్, కొర్ర శ్రీను, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

నేడు సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చింతపల్లి



నేడు మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జిల్లా బహిరంగ సభను వేలాదిమంది తరలి రావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. చింతపల్లి మండల వింజమూరు స్టేజి వద్ద మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి, విముక్తి కోసం పోరాటం చేసిన తెలంగాణ సాయుధ రైతన్న పోరాటం చరిత్ర గల నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడలో జరుగుతున్న 2, 3, 4 తేదీల్లో జరుగుతున్నవి. ఈ మాహసభలో ప్రజా సమస్యలపై చర్చించి నూతన పోరాటాలను నిర్వహించేందుకు ఈ మాసభ ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ మహాసభ సందర్భంగా 2న జరుగు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాము, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారు. ఈ బహిరంగ సభను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య, ఏర్పుల మైబు, ఆరకంటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు





- ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు అనితారాణి

నవతెలంగాణ-నల్లగొండ

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనితారాణి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డు శ్రీ సత్యవతి హాస్పిటల్‌లో మహిళలకు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలకు ఐఎంఏ నీలగిరి ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం మనుమడు డాక్టర్ మల్లు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి నిర్వహిస్తున్న మోకాల మార్పిడి ఉచిత చికిత్స సత్యవతి ఆస్పత్రిలో నిర్వహించడం ఎంతో గర్వకారణమని తెలిపారు.డబ్బులు సంపాదించడం చాలా ఈజీ అని,కానీ పేరు సంపాదించుకోవడం చాలా కష్టమన్నారు. ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలను పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఆస్పత్రి చైర్మెన్ సూరేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్యశిబిరం ఈనెల ఒకటి నుండి 31 వరకు కొనసాగుతుందన్నారు. మహిళలకు అన్ని రకాల రక్త పరీక్షలపై 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. అన్ని రకాల సర్జరీలు, సంతాన సాఫల్య చికిత్సలపై 50 శాతం రాయితీ కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రదీప్‌నాయక్, నీలగిరి ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్, సత్యవతి ఆస్పత్రి వైద్యులు సురేపల్లి రాంమనోహర్, స్త్రీల వైద్యనిపుణురాలు డాక్టర్ సూరేపల్లి సంపద, డాక్టర్ చైతన్య, ఆస్పత్రి సిబ్బంది శ్రీశైలం, పవన్, నరేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణలో సాగర్ ఆస్పత్రికి అవార్డు

- ఉత్తమ అవార్డు అందుకున్న కౌన్సిలర్ మంచా నాయక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్‌లోని కమలాన్ నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ టెస్టింగ్ సెంటర్లో కౌన్సిలర్‌గా పని చేస్తున్న మంచా నాయక్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉత్తమ అవార్డును అందుకున్నారు. నాగార్జునసాగర్‌లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఎయిడ్స్, హెచ్ఐవీ నియంత్రణ, వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలను అందించడంలో ఉత్తమ సేవలను అందించినందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన కా ర్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ హరికృష్ణ మరియు డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్ చేతుల మీదుగా ఐసిటిసి కౌన్సిలర్ మాలోత్ మంచా నాయక్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంచా నాయక్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డు రావడం ఆనందంగా ఉందని, ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. బాధితుల జీవిత కాలాన్ని పెంచేందుకు అవగాహన పెంపొంది ంచాలని చెప్పారు. వారు పౌష్టికాహారం, అవసరమైన మందులను తీసుకునేలా చూడాలని తెలిపారు. ఎయిడ్స్‌పై అవగాహన పరచడంలో స్వచ్ఛంద సంస్థలు కూడా మెరుగైన పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న మంచా నాయకులు కమల నెహ్రూ ఆసుపత్రి సిబ్బంది, ఐ సి టి సి సిబ్బంది అంజయ్య అభినందనలు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

ప్రతి కార్యకర్తకు అండగా కాంగ్రెస్



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ప్రతి కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని సూర్యాపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సూర్యాపేట మండలం కాసరబాద గ్రామానికి చెందిన ఒగ్గు లచ్చు బాబు కుటుంబానికి కాసరాబాద్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. కార్యకర్తలు అందరూ కలిసి 45 వేల రూపాయలు జమ చేయగా కోతి గోపాల్ రెడ్డి 15000 రూపాయలు కలిపి మొత్తం 60 వేల రూపాయల నగదును లచ్చి బాబు కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లచ్చి బాబు ఆకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగానీ సైదులు. పూజర్ల రవి. సుహనే రాజు. చింత భాస్కర్. దంతాల నరేష్. లింగయ్య సతీష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అక్కడక్కడా వర్షం

నవతెలంగాణ-మునగాల

ఫంగల్ తుఫాన్ ప్రభావంతో ఆదివారం సాయంత్రం మండలంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అడపాదడతా చినుకులు పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కారణంగా కోతకు వచ్చిన వరి పంటలు నేలమీద పడిపోతున్నట్లు రైతులు తెలుపు తున్నారు. పంట పోలాలు పడిపోవటం రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం వుంది. ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం అగమాగం అవుతున్నాయి. ఆర బోసిన వడ్లను రైతులు కుప్పలుగా చేసి పట్టాలు కప్పుకుంటున్నారు. అసలే ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో మ్యాచర్ రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం ఆరకుండా మబ్బులు వానలు తమను వెంటాడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ తీరం దాటే సమయంలో వర్షాలు తాకిడి వుంటుందనే హెచ్చరికలతో రైతులు దిగులు చెందుతున్నారు. ఇంకా ఆయకట్టు ఎత్తిపోతల పథకాల కింద అక్కడక్కడా వరి చేలు కోసేందుకు వున్నాయి. సాంబ మసూరిరకం పంటలు ఆలస్యంగా కోతలకు వస్తున్నాయని రైతులు పెర్కొంటున్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల దృశ్యమాలిక



లాంగ్వేజ్ పండిట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

- సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాసులు



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో గత కొన్ని దశాబ్దాలుగా భాష ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలని పరిష్కరించి వారికి స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇప్పించడంలో విశేషమైన కృషి చేశామని రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాసులు అన్నారు. ఎస్ఎల్‌టిఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల పదోన్నతి పొందిన భాష ఉపాధ్యాయులు రాష్ట్ర శాఖ అధ్యక్ష వర్గాన్ని ఆదివారం స్థానిక నంబర్ 2 ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేసే సంఘం ఎస్ఎల్‌టిఏ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ భాష ఉపాధ్యాయుల సమస్యల సాధనలో సంఘం ముందుండి పోరాడుతుందని తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు సత్యనారాయణ కామ్లే, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్రిపల్లి రమేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య ,నల్గొండ జిల్లా అధ్యక్షుడు సాగర్ల సత్తయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఎల్టి అధ్యక్షులు రాములు పాల్గొన్నారు.

ప్రతిఇంటికి ప్రజాపాలన పథకాలు

- తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శ్రవణ్

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



మండల పరిధిలోని లక్ష్మీతండ, రాజానాయక్ తండ, ఏర్కారం గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రజా పాలన పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శ్రవణ్ అన్నారు. ఏడాది పాలన పురస్కరించుకొని జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల ప్రకారం జిల్లా లోనీ ప్రతి గ్రామంలో ప్రతి మండలం మూడు నుంచి ఐదు గ్రామాలలో కళా జాత ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఆరు గ్యారంటీలలో ప్రతి మహిళ ఉచిత బస్ ప్రయాణం చేయడం ,ప్రతి మహిళకు ఐదు వందల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన పేదలకు ఐదు లక్షల రూపాయల తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయడం జరుగుతుందని, రైతులకు రైతు భరోసా పేరుతో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. గృహ జ్యోతి పథకం తో ప్రతి ఇంటికి రెండు వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ యూనివర్ సిటీ తో రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళా కారులు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట బిక్షపతి,పల్లెల రాము,పల్లెల లక్ష్మణ్,కుందమల్ల నాగలక్ష్మి, ఒంటెపాక ప్రియంక, నెమ్మాది స్రవంతి, మేడి ప్రియదర్శిని, మేడి ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నవతెలంగాణ-సూర్యాపేట



క్రీడలు అధికారుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతతను ఇస్తాయని అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా పాండు నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక కుడకుడ రోడ్డులోని మైదానంలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ సంవత్సరం స్పోర్ట్స్ మీట్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పని వత్తిడితో సతమతమయ్యే అధికారులకు ఈ క్రీడలో ఎంతో మానసిక ప్రశాంతతను ఇస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన ఉత్సవాలను శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ అధికారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పదవీ విరమణ పొందిన అధికారులను తీరిగి శాఖలో రెగ్యులర్ పోస్టులను ఇవ్వవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ ఇంజనీరింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము స్వామి, రాష్ట్ర నాయకులు పల్లె పిచ్చయ్య, రామకృష్ణ, అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ సంఘం కార్యదర్శి దాసరి మల్సూర్, కోశాధికారి సిహెచ్ రవి కుమార్, అసోసియేట్ అధ్యక్షులు పిడమర్తి లింగయ్య, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వాజీద్, డిఇలు రమేష్, చంద్రశేఖర్, ఎఈలు ఉదయ్ కుమార్, శివ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మద్దిరాల



మండల పరిధిలోని గోరేంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ వివిధ హోదాల్లో స్థిరపడిన వారంతా మరోసారి తాము చదివిన బడిలో కలుసుకొని ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు. అందరి జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులతో,వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివని పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో చెప్పలేమని అన్నారు.అలా కలిసి జ్ఞాపకాలునెమరేసుకున్నారు.అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, కృష్ణారెడ్డి, విద్యార్థులు పూసపల్లి శ్రీనివాస్, మట్టపల్లి శ్రీశైలం, గిలకత్తుల పూర్ణచందర్, కాసం రమాదేవి, ఉమారాణి, మేడుదుల అవులయ, లింగయ్య, ప్రకాష్ రమేష్, పరమేశ్, రవీందర్, మల్లయ్య, గోపాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- 25 ఎకరాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ల నిర్మాణం
- టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు, రుచికరమైన, నాణ్యతగల భోజనం అందించడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిందని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇమాంపేట కస్తూర్బా గాంధీ మైనారిటి గురుకుల పాఠశాలను రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేష్‌తో కలిసి ఆయన సందర్శించి అక్కడ బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత పాటిస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే మెస్ చార్జీలను, కాస్మొటిక్ చార్జీలను పెంచారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇరవై ఎకరాలలో పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. తాను కస్తూర్బ మైనారిటి పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రేడ్ ఇండియా- సువెన్ ఫార్మా సహకారంతో ఏడు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలకు ప్రహరి గోడ నిర్మాణం చేస్తామని చెప్పారు. పాఠశాల లో తరగతి గదుల కొరత వుందని, కోటి ఇరవై లక్షల రూపాయల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ఎస్టిమేషన్ రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదులను, వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిసి సంక్షేమ అధికారి గామయ్య, ఎస్ సి సంక్షేమ అధికారి లత, ఎస్ టి సంక్షేమ అధికారి రమేష్ నాయక్, డిఇవొ అశోక్, గురుకుల పాఠశాల స్పెషల్ ఇంచార్జ్ నారాయణమ్మ, డిసిడివొ పూలన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్‌లు మహమ్మద్ షఫి, వెలుగు వెంకన్న, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, వల్దాసు దేవేందర్, నిమ్మల వెంకన్న, యాట ఉపేందర్, అంజయ్య పాల్గొన్నారు.

పీఆర్సీని ప్రకటించి నగదు రహిత వైద్యాన్ని అందించాలి

- ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రభుత్వాలు ఎన్ని మారిన ఉపాధ్యాయుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ నందు ఎస్టియు సూర్యపేట జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వార్షిక సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పిఆర్సిని వెంటనే ప్రకటించి నగదు రహిత వైద్య సేవలను అందించాలని ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న బకాయిలన్నింటినీ చెల్లించి 317 జీవో బాధితులు అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన బాధ్యతలను ఉపాధ్యాయుల నుండి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు, ఎస్టియు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్థిక కార్యదర్శి రూప్లా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బూర వెంకటేశ్వర్లు, గురువారెడ్డి, చేపూరి నరసింహారావు, గుండు ఆదినారాయణ, బెజవాడ శ్రీనివాస్, వివిధ మండలాల బాధ్యులు ఎం నరసింహారావు, గొర్రె నాగరాజు, వి చంద్రశేఖర్ ,ఎస్.కె కాసిం, సిహెచ్ శ్రీనివాస్, సురగాని లింగయ్య, నాగిరెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కృష్ణయ్య వర్ధంతి

నవతెలంగాణ-కోదాడటౌన్

పోలీస్ కృష్ణయ్య 15వ వర్ధంతి సందర్భంగా, కోదాడ పట్టణంలో ఉన్న ఎల్ఐసి కార్యాలయం వద్ద, కోదాడ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ పట్టణ సీఐ రాము ముఖ్యఅతిథిగా హాజరై, పోలీస్ కృష్ణయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోదాడ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య వర్ధంతి, జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు ఒక మంత్రి పదవి కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ముదిరాజులు ఎంతగానో కష్టపడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ముదిరాజులను గుర్తించి రానున్న స్థానిక సంస్థల్లో జనాభా తామాష ప్రకారం అన్ని పార్టీలలో అవకాశాలు కల్పించాలని తెలిపారు. అలాగే పోలీస్ కృష్ణయ్య వర్ధంతి కానీ, జయంతి కానీ, వచ్చేలోపు కోదాడలో ఎల్ఐసి కార్యాలయం వద్ద పోలీస్ కృష్ణయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.




కాంగ్రెస్‌లో చేరిన ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్

నవతెలంగాణ-చింతలపాలెం

ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ వేములూరి రంగాచారి హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని కాంగ్రెసు పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. ఆయనతో పాటు మరి కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారన్నారు. ఈ కార్యక్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, గుడిమల్కాపురం గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలకు అనూహ్య స్పందన

నవతెలంగాణ-చింతలపాలెం



వ్యాసరచన పోటీలకు అనూహ్యస్పందన లభించిందని మండల విద్యాధికారి నారఫరాజు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని చింతల పాలెం మండల ఎమ్ఆర్సి భవనంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ ఈ పోటీలకు అనూహ్యమైన స్పందన వచ్చి, మండలంలోని వివిధ పాఠశాలల నుండి 64 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారన్నారు.

అంతరించిపోతున్న వృక్షజాతులను కాపాడాలి

నవతెలంగాణ-కోదాడటౌన్



మానవీయ విలువలను పెంపొందిస్తున్న హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా మానవీయ విలువలను పెంపొందిస్తుందని ఆ సంస్థ జోనల్ కోఆర్డినేటర్ సిహెచ్ శివ ప్రసాద్ పేర్కొన్నారు.. ఆదివారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర బండపాలెంలోని మామిడి తోటలో నిర్వహించిన వనభోజన కార్తీక సమారాధనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సంస్థ ఆధ్యాత్మిక చింతన. ధ్యానంతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు నైతిక విలువలతో సన్మార్గంలో నడిచేందుకు ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని అంతరించిపోతున్న వృ క్షజాతులను పున రుజ్జీవింప చేసేందుకు సంస్థ చర్యలు చేపడుతుందన్నారు.. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలతో మానసిక ఒత్తిడిని అధిగమించి ప్రశాంత జీవనం కొనసాగించేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కోఆర్డినేటర్ డాక్టర్ శివరాంప్రసాద్, సీనియర్ ప్రిసెప్టర్ డాక్టర్ రామారావు, కనకదుర్గ, లక్ష్మీ నరసింహ చార్యులు, నారాయణరెడ్డి, చింతకుంట లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పాండురంగారావు పాల్గొన్నారు.

గానం ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించే ప్రతిభ

- జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యామా ప్రభాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



గానం ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించే ప్రతిభ అని అలాంటి నేపథ్యగానం ఘంటసాల ఆలపించి అమర గాయకుడిగా సినీ సంగీత ప్రపంచానికి మార్గదర్శకులు అయ్యారని జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యామా ప్రభాకర్ అన్నారు. ఈ నెల 4న ఘంటసాల 102వ జయంతిని పురస్కరించుకుని శ్రీ జ్ఞాన సరస్వతి సంస్కృతిక కళావేదికకు చెందిన జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుండా రమేష్‌ల ఆధ్వర్యంలో జిల్లా ప్రాంగణంలో జరిగే రాష్ట్రస్థాయి ఘంటసాల పాటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ పాటల పోటీలకు సూర్యాపేట, హన్మకొండ, నల్గొండ, మిర్యాలగూడ, ఖమ్మం, హైదరాబాద్, నకిరేకల్, హుజూర్నగర్, నేరేడుచర్ల పట్టణాల నుండి 70 మంది గాయకులు పాల్గొన్నారని వివరించారు. గెలుపొందిన వారికి డిసెంబర్ 4న గంటసాల జయంతిని పురస్కరించుకొని స్థానిక శ్రీ గ్రాండ్ హెూటల్లో బహుమతి ప్రధానం చేయబడుతుందని తెలిపారు. జిల్లా బాల భవన్ ప్రాంగణంలో సూపరింటెండెంట్ బి రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా ఘంటసాల చిత్రపటానికి పుష్ప మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి హమీద్ ఖాన్, న్యాయ నిర్ణే తలుగా కల్లూరి నాగయ్య దేవులపల్లి ప్రశాంతి, కవిత వ్యవహరించారు.

'బ్రాహ్మణ పరిషత్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలో బ్రాహ్మణ పరిషత్‌ను వెంటనే ఏర్పాటు చేసి అందుకు కావలసిన నిధులను కేటాయించాలని బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నారపరాజు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కలువకొలను ప్రసాద్ సుధాకర్ తోటలో ఏర్పాటుచేసిన బ్రాహ్మణ సంఘం కార్తీక వనభోజనాలలో పాల్గొని మాట్లాడారు. పేరుకే బ్రాహ్మణ కులం అగ్రకులం అయినప్పటికీ మారిన పరిస్థితులలో నేడు కూటికి కూడా గడవని కడుపేదలు బ్రాహ్మణ కులంలో ఉన్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను బ్రాహ్మణులలో పేదవారైన వారందరికీ వర్తింపజేయాలన్నారు. పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇళ్లలో బ్రాహ్మణులకు కేటాయింపు జరిపాలన్నారు. ఈ కార్యక్రమంలో వేదం చదివే విద్యార్థులకు బహుమతులు అందించారు ప్రముఖులను సన్మానించారు ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా నారపరాజు వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా గుడుంబా దామోదరచార్యులు ప్రధాన కార్యదర్శిగా ధూళిపాల కృష్ణ ప్రసాద్ సహాయ కార్యదర్శిగా బొబ్బిళ్ళ పాటి శేషగిరిరావు కోశాధికారిగా భువనగిరి శ్యాంసుందర్ మహిళా కార్యదర్శిగా చకిలం ఉమా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్రాహ్మణ ప్రముఖులు కల్వకులను ప్రసాద్ సుధాకర్ కూనపులి చలపతిరావు జగదీష్ చంద్ర ప్రసాద్ అరుణ్ కుమార్ దేశ్ముఖ ఊరే రామ్మోహన్రావు మంత్రి ప్రగాఢ సుందర రాఘవరావు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి మల్లెల వద్దన అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మల్లెల వందన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ మరియు టీబి అనేవి రెండు మానవుని యొక్క శక్తి సామర్థ్యాలు తగ్గిస్తాయని కాబట్టి వీటిని దూరంగా ఉంచుకోవాలని జాగ్రత్తలు తెలిపారు. రక్తమార్పిడి,అపరిశుభ్రత వలన ఆ రక్షిత లైంగిక సంపర్కం వలన వచ్చే వ్యాధి అన్నారు. ముఖ్యంగా గర్భిణీలు వారి భర్తలు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలన్నారు.దీని వల్ల పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి నుండి రక్షణ పొందేందుకు అవకాశాలుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప, ఏఎన్ఎంలు మాధవి, శ్రీలత, రజిత పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు జర్నలిస్టులు సన్మానం



నవతెలంగాణ-మద్దిరాల

ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డిని నియమించినందుకు మండల కేంద్రంలో జర్నలిస్టులు ఆదివారం ఆయన ను కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్యాంబాబు, వర్దెల్లి వెంకన్న, గుండాల లింగయ్య యాదవ్, మధు, వెంకన్న, శ్రీనివాస్ లు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-రామన్నపేట

ఈ నెల 15న చౌటుప్పల్ మండలకేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) పార్టీ జిల్లా మూడవ జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. ఆదివారం మండలంలోని మునిపంపుల, దుబ్బాక గ్రామాలలో ఇంటింటికి సీపీఐ (ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శిలు నోముల రమేష్, గుండాల ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, నాయకులు తాళ్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, గట్టు మహేష్, పోగుల ఉపేందర్, కంబాలపల్లి మత్స్యగిరి, గుండాల అనిల్ కుమార్, గుండాల నరేష్, తురకపల్లి నరేష్, కానుకుంట్ల ఉపేందర్, గంటపాక శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపల్ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి బ్యాచ్ 2006-07 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు.విద్యార్థులు పాఠశాల మధుర జ్ఞాపకాలను తరగతి గది పాఠ్యాంశాల అనుభవాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరకొండ అశోక్, ఏలే ఉమాశంకర్, దోర్నాల శ్రీనివాస్, దేవరకొండ దయాకర్ పూర్వ విద్యార్థులు రజిని,లలిత,శోభ, శ్రీలత,శ్రీవాణి, కవిత, ఝాన్సీ, సౌజన్య, స్వాతి, శ్వేత,తేజ, లక్ష్మి, భవాని, నాజియా, సరిత తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజా విజయోత్సవాలు



నవతెలంగాణ-భువనగిరి

ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా మొదటి రోజు 2 కే రన్‌ను ఆదివారం ప్రభుత్వ భువనగిరి జూనియర్ కళాశాల (బాలుర) నుండి భువనగిరి ఖిల్లా వరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతోందన్నారు. డిసెంబర్1 నుండి 9వ తేదీ వరకు జరిగే అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.మొదటి రోజు 2 కేరన్ ప్రోగ్రాం చాలా విజయవంతంగా నిర్వహించామన్నారు.ఇదే స్ఫూర్తితో జిల్లా అధికారులు వారి వారి షెడ్యూల్స్ ప్రకారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలని తెలియజేస్తూ ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు.సెల్ ఫోన్ వద్దు ..ఆటలే ముద్దు, మహిళలకు వరం మహాలక్ష్మి పథకం, రైతుల అండ రైతు భరోసా, అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి కే.ధనంజనేయులు, హెరిటేజ్ కమిటీ సభ్యులు వెంకట్‌రెడ్డి, అంజయ్య దిడ్డిబాలాజీ జిల్లా అధికారులు, సిబ్బంది, నవభారత్ యువజనసంఘం నాయకులు కరుణ్ పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ-అడ్డగూడూరు

అడ్డగూడూరు మండ కేంద్రంలో కరపత్ర ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపన్న సారథ్యంలో జనవరి 19న హైదరాబాదులో జరగబోయే మాదిగల మహాగర్జన విజయవంతం కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలములపరుశరాములుమాదిగ, అడ్డగూడూరు మండలఇన్‌చార్జి ఇటికాల ఆంజనేయులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకొని విస్తృత ప్రచారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి కోరారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాల నుండి జగదేవ్‌పూర్ మీదుగా పశువుల వైద్యశాల వరకు ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్‌పై ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థల పనితీరును మెచ్చుకున్నారు.



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.మనోహర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అది రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఈ రంగంలో విశిష్ట సేవల పెంచిన వైద్యులకు ,సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.సాయినాథ్, డాక్టర్ వీణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సియోరా అంటేనే భద్రత, భవిష్యత్ కల్పించడమే సియోర సంస్థ లక్ష్యం

- సియోరా డెవలపర్స్ ఎండి, చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్లాట్లు కొనుగోలు చేసే కస్టమర్లకు వెంచర్ యజమానులు ఒక భద్రత, నమ్మకం కల్పించాలని సియోర డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరీగారి జైపాల్‌రెడ్డి, చైర్మెన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో 35 ఎకరాల సీయోరా ఈ లైట్ వెంచర్‌లో బ్రోచర్లను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు దారుల పట్ల డైరెక్టర్లు, ఏజెంట్లు బాధ్యతగా ఉండాలన్నారు. ప్రజల నమ్మకంతో 2013 సంవత్సరం నుండి ఇప్పటి వరకు యాదాద్రి జిల్లాలో 18 వెంచర్లను ఏర్పాటు చేశామన్నారు.వెంచర్లు ఎలాంటి సమస్య లేకుండా రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వంటి సౌకర్యాలు అన్ని కల్పించడం జరుగుతుందన్నారు. సియోర శక్తి కౌంట్ శ్రేయస్ వెంచర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు డెవలపర్స్‌లో పనిచేసే డైరెక్టర్లు ఏజెంట్లు అందరూ సహకరించాలని కోరారు. డెవలపర్స్ పట్ల ప్రజల్లో ఇంకా నమ్మకం తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సత్యనారాయణ, శంకర్, లక్ష్మణ్‌రెడ్డి, సరిత, సుబ్బారెడ్డి, సందీప్, సురేష్, జానకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ మూవీ చూసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ ఆనవాలు లేకుండా చేస్తానన్న కొందరు వ్యక్తులకు గుణపాఠంగా ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ప్రథమ పాత్ర కేసీఆర్ ఉద్యమ సమయంలో కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ తెచ్చుడు. అన్న భావన తోటి కేసీఆర్ వీరాభిమాని హీరో రాకింగ్ రాకేష్- కేశవచంద్ర రామవత్ మూవీ భువనగిరి మండల యువజన విభాగం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో వసుంధర థియేటర్లో ఫస్ట్ షో ఉచితంగా ప్రదర్శించారు. భువనగిరి యువజన విభాగం మండల అధ్యక్షులు ములే నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ భువనగిరి మండలఅధ్యక్షుడు జనగాం పాండు, జిల్లా యువజన నాయకుడు ర్యాకల శ్రీనివాస్ తిలకించారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పోల ప్రవీణ్‌కుమార్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరుమధు, రచ్చమల్ల సందీప్, మధుసూదన్‌రెడ్డి, జనగాం మహేష్, శ్యామల చందు, సందీప్ నేత, ఇటుకల భాను, ఓరుగంటి రమేష్, భిక్షపతి, జనగాం శ్రీను, గోపి మలేష్, రాజశేఖర్, శివ, అమీర్. శివ, యువజన నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య పరిరక్షణకై పోరాడండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విద్యా పరిరక్షణకై విద్యార్థులు, యువత పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో ఆదివారం అయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ నిరుపేద, పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అందని ద్రాక్షలా తయారు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం విద్యార్థులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోం

నవతెలంగాణ-రాజపేట

రాజ్యాంగహక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోమని మాలలంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర గోకుల జస్వంత్ అన్నారు. ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న మాలల సింహ గర్జన సభకు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో చింతల దాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కూతురులింగం, మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- గోదావరి జలాలు అందించే వరకు పోరాడుదాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహడిమాండ్ చేశారు.గ్రామంలోని రైతాంగానికి మూసీ నీళ్లకు బదులుగా గోదావరి నది జలాలు అందించే వరకు పోరాడుతామన్నారు.ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 15,16,17వ తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటికి



సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాదికావొస్తున్నా ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఇండ్లు లేక, గత ప్రభుత్వం ఇవ్వక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. రేషన్ కార్డులు, పెన్షన్లు కూడా వెంటనే ఇవ్వాలన్నారు.మండలంలో భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నవారికి నూతన పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.నాడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు లేకపోవడంతో బునాదిగాని కాలువ కోసం పోరాడి సాధించామని, కానీ ఆ మురికి నీరు నేడు అనేక రకాలైన జబ్బులకు కారణమవుతుందన్నారు. భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి ఆ ప్రాజెక్టులోని నీటిని వడపర్తి కత్వ నింపి భువనగిరి చెరువు ద్వారా అనాజిపురం, నందనం, నమత్ పల్లి చెరువులను నింపడం వల్ల ఈ ప్రాంత రైతాంగానికి స్వచ్ఛమైన నీరు అంది అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాంత రైతాంగం కోసం గోదావరి జలాలు సాధించేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాడుతామని ఆ పోరాటాలకు ప్రజలు, రైతులు కలిసి రావాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లికుమార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ1 కార్యదర్శి ఏదునూరి వెంకటేశం, మాజీ వార్డ్ మెంబర్ పిట్టల వెంకటేశం, గంగనబోయిన పాండు, వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షుడు బోల్లెపల్లి కిషన్, నాయకులు మొగిలిపాక సుధాకర్, గంగాధరివెంకటేశం, బొల్లెపల్లిస్వామి, బొల్లెపల్లి క్రాంతి, గంగాధరి భాను పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకుందాం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచిరవికుమార్
- టీఎస్‌యూటీఎఫ్ మండలనూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట

విద్యారంగ అభివృద్ధికి, విద్యారంగా, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్ కోరారు.ఆదివారం రామన్న పేట మండలకేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ మండల మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ నిధులను పూర్తిగా పాఠశాలల అభివృద్ధికి, సౌక ర్యాలను మెరుగుపరచడానికి విని యోగించారన్నారు. తన జీతం, అలవెన్సులను సైతం సమాజానికే ఖర్చు చేసిన నిఖార్సయిన నాయకులని గుర్తు చేశారు. అనంతరం నూతన మండల కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

రామన్నపేట మండలకేంద్రంలో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభలో మండల అధ్యక్షులుగా బాసరాజు యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా మంకాల కుమారస్వామి, మహిళా ఉపాధ్యక్షులుగా కొలను లలిత, ఉపాధ్యక్షులుగా నీలం శేఖర్, కోశాధికారిగా కర్నె త్రివేణి ప్రసాద్, కార్యదర్శులుగా కట్ట కృష్ణయ్య, రామకృష్ణ, మధుబాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు ఎమ్మెల్సీగా అలుగుబెల్లి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్‌కుమార్, పూర్వ జిల్లా కార్యదర్శి మట్టారెడ్డి, సీనియర్ నాయకులు, సభ్యులు కృపాకర్‌రెడ్డి, ఆనందరావు, జగదీష్, జహంగీర్, వెంకటేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్‌కు నివాళులు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని, ముదిరాజ్ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి సంఘం సభ్యులు పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కుక్కదుగు సోమయ్య ముదిరాజ్, సాదు విజయ్‌కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సర్వీస్ తుపాకితో కాల్చుకొని మొట్టమొదటిగా అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని తెలిపారు. ఆయన మరణం స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని గుర్తు చేశారు. పోలీస్ కిష్టయ్య జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి అశోక్, గద్దె నర్సింహ, ఎనబోయిన జంగీర్,ఉడుత భాస్కర్,బీసుకుంట్ల సత్యనారాయణ,కుక్కదుగు పద్మబోయిని బాలరాజ్, మొలకల సత్యనారాయణ, పిట్టల రాములు,బొబ్బిలి ఉమా మహేశ్వర్ ,గోరెంకల శివశంకర్, కొలుపుల నాగరాజు, నీల శ్రీనివాస్, భగత్, పిట్టల బాలరాజు,పిట్టల కనకయ్య,ఎనబోయిన సత్యనారాయణ, కస్తూరి పాండు, పులి వెంకటేష్, బీమారి నర్సింహ,కొలుపుల నాగరాజు,మేడబోయిన వెంకటేష్,గీస కొండల్,తుమ్మల పాండు,ఉడుత వెంకటేష్,పెంట యతీష్, పెంటబోయిన నాగరాజు,జిన్నా కృష్ణ,, లింగాల బాలరాజు,దొప్ప వెంకటేష్,పోతరాజుల రవి,నీల శ్రీనివాస్,కనుక బాలరాజ్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతిని మండలకేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు ఆయన తెలంగాణ కోసం చేసిన ఉద్యమ త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సంఘం మండల అధ్యక్షుడు భువనగిరి ఎల్లయ్య, ఇక్కుర్తి ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు రేగులభిక్షపతి, నాయకులు మానెగల్ల విక్రమ్, చొప్పరిమొగులయ్య, దాసరినాగరాజు, నరసింగరావు, దాసరి నరేష్, రేగులసిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో..



భూదాన్‌పోచంపల్లిలో..

రాజపేట: రాజపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్‌కి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండలఅధ్యక్షులు పులి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పాండవుల బిక్షపతి, జిల్లా నాయకులు బత్తెం బాలరాజ్, పిట్టల జయరాములు, అంకిరెడ్డి బాలయ్య, రామ జగదీష్, కర్రె కనకయ్య, ఉప్పంతల మల్లేష్, పండుగ రమేష్, నరసింహులు, సంపత్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మలి దశ ఉద్యమ తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ్ల భాస్కర్‌ముదిరాజ్, జింకల బసవయ్య, చిట్టి శ్రీనివాస్, జినుకల యాదగిరిముదిరాజ్, చింతల రామచంద్రం, వనంఅశోక్,జింకల భాష,వనం శ్రీనివాస్, జినుకలకుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట :మలిదశ ఉద్యమకారుడు తొలి అమరుడు పోలీసు కిష్టన్న వర్ధంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తూ డిసెంబర్ 1 ని తెలంగాణ రాష్ట్ర సాధన అమరుల స్మృతి దినంగా ప్రకటించాలని ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు వంగపల్లి అరుణ్‌కుమార్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పోలీస్ కిష్టన్న వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం యాదగిరిగుట్టలో కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు ఇండ్ల వెంకటేష్,జిల్లా నాయకులు పల్లెపాటి బాలయ్య ,ఆకవరం కృష్ణ , పల్లెపాటి కృష్ణ, పల్లెపాటి మహేష్,పల్లెపాటి వెంకటేష్,నరసింహ,సాయిని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులుగా పరిగణించాలని ఉత్తర్వులు జారీ

- విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరాచారి

నవతెలంగాణ-రామన్నపేట

వృత్తిపరంగా కాకుండా కంసాలి, వడ్ల, కంచరి, కమ్మరి, శిల్పులు, అందరు విశ్వబ్రాహ్మణులే అని పరిగణించాలని పేర్కొంటూ ప్రభుత్వం రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లకు జీవో జారీ చేయడం స్వాగతీయమని విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ అడ్వకెట్ పెందోట శ్రీనివాస్ వేసిన పిటీషన్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణ కులం కాకుండా వృత్తి పరంగా వేర్వేరు కులాలను చేర్చి సర్వే చేయడంపై రాష్ట్ర హైకోర్టు స్పష్టత నిచ్చిందన్నారు. రాష్ట్రంలో బీసీ కులాలను వర్గీకరించిన జీ.ఓ. లో వృత్తులైన కంసాలి, వడ్ల, కంచరి, కమ్మరి , శిల్పి లను విశ్వబ్రాహ్మణ కులంగా పేర్కొంటూ స్పష్టంగా తెలిపిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వే లోని ఫారాలలో విశ్వ బ్రాహ్మణ కులం కాకుండా వృత్తులను అనుసరించి కంసాలి, వడ్ల, కంచరి, కమ్మరి , శిల్పి లను వేర్వేరు కులాలుగా పేర్కొందన్నారు. దీనితో, వేర్వేరు కులాలుగా పేర్కొనడం పట్ల విశ్వ బ్రాహ్మణ సంఖ్య తగ్గి రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలలో తీరని అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర హై-కోర్టు ఇచ్చిన ఈ ఉత్తర్వుల పట్ల సీనియర్ అడ్వకేట్ పెందోట శ్రీనివాస్, విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ వికాసానికి తోడ్పాటునందించిన విశ్వబ్రాహ్మణ తెలంగాణ లీగల్ సెల్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు కాన్జోజు శ్రీనివాసాచారి, ఆకవరం శ్రీనివాసచారి, చోల్లేటి చంద్రశేఖరాచారి, కాన్జోజు పాండురంగాచారి, కన్నెకంటి ప్రభాకరా చారి, మారోజు రాఘవాచారి, పిన్నోజు వెంకటేశ్వర్లు చారి, కూరెళ్ల బిక్షమాచారి, పిన్నోజు ఉపేందర్ చారి, ఖాన్జోజు వెంకటాచారి, ఆకవరపు ఉదయ్‌చారి, కాన్జోజు సైదుల్ చారి,కొల్లోజు నరేష్‌చారి, శుభకోటి శ్రీకాంతాచారి, అక్కినపల్లి ఉపేంద్రాచారి, కూరెళ్ళ రామకృష్ణాచారి, గిన్నెల సాయికుమార్‌చారి తదితరులు పాల్గొన్నారు.



టైర్ల రీసైక్లింగ్ కంపెనీ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఫిర్యాదు

నవతెలంగాణ-మోటకొండూరు

వ్యర్థ రసాయన కార్బన్ పదార్థాల వల్ల రైతుల పంట పొలాలు మూగ జీవాలు అనారోగ్యాల బారిన పడి చనిపోతాయని,పంట పొలాల మధ్యలో ఏర్పాటు చేస్తున్న టైర్ల కంపెనీని మూసి వేసి అనుమతులు లేకుండా చేయాలని కాటేపల్లి గ్రామస్తులు కంట్రోల్‌బోర్డు వారికి ఆదివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనీసం గ్రామ రైతులకు సమాచారం ఇవ్వలేదని, అనుమతి తీసుకోలేదన్నారు.పైగా కంపెనీ యాజమాన్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నదని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.



అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలో ఆదాని ఏర్పాటు చేయతలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాస గృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయవద్దని కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటుచేసిన అభిప్రాయ సేకరణలో రామన్నపేట మండలంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించారని తెలిపారు. ఇక్కడ అత్యధిక శాతం ప్రజలు వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్నారని, కులవృతులు కూడా చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల ప్రజల జీవనమనుగడకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని మంత్రికి వివరించినట్లు తెలిపారు. లగచర్ల, జగిత్యాల ఇంధనాలు ఫ్యాక్టరీని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనీ అలాగే ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీని కూడా రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రామన్నపేట రైల్వేస్టేషన్‌లో కరోనాకు ముందు 9 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేవని, నేడు కేవలం రెండు రైళ్లు మాత్రమే ఆగుతున్నాయన్నారు. నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు అన్ని రైలు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశానన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో మండల ప్రధానకార్యదర్శి మిర్యాల రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి భాషకర్ల నరేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రాపోలు రమేష్, మండల కార్యదర్శి రావుల నరేష్ ఉన్నారు.



జిల్లా మహిళా కబడ్డీ సెలక్షన్‌లో క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం ఫ్రెండ్స్‌క్లబ్ ఆవరణలో జరిగిన 71వ సీనియర్స్ మహిళల కబడ్డీ సెలక్షన్స్, యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో ఎంపిక చేశారు.జిల్లావ్యాప్తంగా 126 మంది క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడాకారుల ఎంపికకు ముఖ్య అతిథులుగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొంగడి మహేందర్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, జిల్లా యువజన క్రీడా శాఖల అధికారి ధనుంజయ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి గంధమాల కుమార్, మాదాస్ జోసఫ్, చిందం విజయకుమార్, జిత్తు నరేష్, పూలచంద్రకుమార్, యాట సందీప్, శ్రావణ్, అనిల్, వ్యాయామ ఉపాధ్యాయురాలు రజిత, శ్రీలత, రజిత పాల్గొన్నారు.



మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో శనివారం రాత్రి గిరిజన బాలుర వసతి గృహంలో, మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో 35 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, సంస్థ ఉపాధ్యక్షులు కుళ్ళ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి తుంగకుమార్, కోశాధికారి చిక్క శ్రావణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు దూసరిమురళి, బీమగాని రమేష్, గల్మ రాజెందర్ రెడ్డి, ఏర్రగొల్ల పాండు, చందఉపేందర్, అంగడి ఆంజనేయులు, కేతవత్ క్రాంతినాయక్, గాజుల వెంకటెశ్ యాదవ్ పాల్గొన్నారు.



టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి

నవతెలంగాణ-రాజపేట

ఆలేరులో టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆలేరు నియోజకవర్గం సమన్వయకర్త బోనగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు రేగు బాల నరసయ్య పిలుపునిచ్చారు. రాజపేట మండలకేంద్రంలో ఆదివారం ఆ పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నర్సింహాగౌడ్, భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి తుర్కపల్లి మండలఅధ్యక్షులు గుండాభాస్కర్, యాదగిరిగుట్ట మండల ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావుగౌడ్ ఎడపెల్లి సత్తయ్య స్థానిక నాయకులు డాక్టర్ నీల కనకయ్య, కల్లూరిమల్లారెడ్డి,గొల్లేని ఐలయ్య, కొత్త నరసింహులు, ఎర్ర కిష్టయ్య, జెట్ట బీరప్ప, శీతల సిద్ధులు, వేముల సత్తయ్య, షేక్ ఖాశీం పాల్గొన్నారు.

రుకునమ్మకు ఘననివాళులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నీర్నెముల గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు బండా జగన్మోహన్‌రెడ్డి మాతృమూర్తి బండ రుకునమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, లాయర్స్ యూనియన్(ఐలూ)జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, మాజీ వైస్ఎంపీపీ నాగటిఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు బల్గురి అంజయ్య, బోయిని ఆనంద్, నీల ఐలయ్య రుకునమ్మ మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు సుర్వి శ్రీనివాస్, బోయిని మల్లేష్, నెమనంది అశోక్ పాల్గొన్నారు.



నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుని ఆదివారం వెలుగులోకి వచ్చింది. మృతుడి కుటుంబసభ్యులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పేరుపొంగు మదన్(23) అనే వ్యక్తి గ్రామం శివారులోని పాతకోటి శ్రీను కౌలుకు చేస్తున్న వ్యవసాయ పోలంలో వరికోత మిషన్‌పై డ్రైవర్ కూలీ పనికి వెళ్లాడు. సాయంత్రం 3గంటల సమయంలో వడ్లను ట్రాక్టర్ ట్రాలిలో పోసే క్రమంలో వాహనాన్ని మలుపుతుండగా అదుపుతప్పి కిందపడిపోగా ట్రాక్టర్ ముందుకు వెళ్తూ ట్రాక్టర్ ట్రాలి టైరు ప్రమాదవశాత్తు మదన్ తల మీది నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుని భార్య రజిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించినట్లు రూరల్ ఎస్ఐ లోకేష్ తెలిపారు. మృతునికి ఇద్దరు కొడుకులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మఠంపల్లి



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చెన్నాయపాలెంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చెన్నాయపాలెంకు చెందిన బానోతు శంకర్(40) ఆదివారం పొలం వద్దకు వెళ్లి నియంత్రికను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతిచెందాడన్నారు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల15,16,17వ తేదీలలో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం భువనగిరి పట్టణంలో ఇంటింటికి సీపీఐ(ఎం) రెండు రోజుల కార్యక్రమాన్ని బంజారాహిల్స్ కాలనీలో బట్టుపల్లి అనురాధ ప్రారంభించి మాట్లాడారు.జిల్లాలో మూసీ మురికినీటి సమస్యపై , జిల్లా ప్రజా సమస్యలపైన సిపియం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నెల రోజులపాటు పాదయాత్ర నిర్వహించి పోరాడింది జిల్లాలో ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో రెండు రోజులపాటు వంటావార్పులతో నిద్రలు చేసి



ప్రభుత్వాన్ని మేల్కొల్పింది తమ పార్టేనన్నారు.మూసి నీటి కాలుష్యాన్ని అరికట్టాలని -ప్రత్యామ్నాయ గోదావరి నీటిని అందించాలని బునాదిగాని కాలువ, భీమలింగం, పిలాయిపల్లి కాలువల సాధన కోసం వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని నిరంతరం పోరాటాలు నిర్వహించిందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్‌గౌడ్ , కల్లూరు మల్లేశం, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, రాచకొండ రాములమ్మ,మండల కార్యదర్శులు పోతరాజు జహంగీర్, కొల్లూరు ఆంజనేయులు,ర్యాకల శ్రీశైలం,గాడి శ్రీను, పల్లెర్ల అంజయ్య, జిల్లా నాయకులు లావుడ్య రాజు, చింతల శివ , బోడ భాగ్య, కల్లూరి నాగమణి, సిలివేరు ఎల్లయ్య, అంజయ్య , కొండ అశోక్ , పల్లెర్ల రంగయ్య, మహేందర్, భాస్కర్, డానియెల్, లలిత, కిరణ్ , శ్రవణ్ , లక్ష్మయ్య, యాదయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో.. గుప్పుమంటున్న గంజాయి

- చూసి చూడకుండా వదిలేస్తున్న వైనం

నవతెలంగాణ-కోదాడరూరల్

గంజాయి గ్రామాలలో జోరుగా క్రయవిక్రయాలు జరుగుతూ గ్రామాలలో గుప్పు మంటోంది. గతంలో నగరాలలో ఉండే గంజాయి విక్రయాలు ప్రస్తుతం గ్రామాలలో జోరుగా సాగుతుంది. విషయం తెలుసుకున్న పోలీసులు వాటిని కట్టడి చేయాల్సింది పోయి. దొరికిన వారిని కేసుల నుండి బయటకు తప్పించడం కోసం రాజకీయ నాయకుల ఒత్తిడి కారణమైతే.. లాలూచీల కు లోబడి తప్పిస్తున్నారని గ్రామాలలో జోరుగా చర్చ సాగుతుంది. ఇటీవల మండల పరిధిలోని చిమిరియాల, ద్వారకుంట గ్రామాలలో గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్న విషయ తెలుసుకు కొంతమంది పోలీసులు వారిని పట్టుబడి చేశారు అని గ్రామస్తులు తెలుపుతున్నారు. కానీ పోలీసులు విషయాన్ని బయటకు పొక్క నీయకుండా చూస్తున్నారు. వీరిలో ప్రముఖులు ఉండటంతో వారిని తప్పించడం కోసం లాలూచీలు పడినట్లు సమాచారం. గంజాయి విక్రయం వలన ఎన్ని అనర్థాలు జరుగుతాయో తెలిసి కూడా అధికారులు ఈ విధంగా ప్రవర్తించడం ఏంటని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు గంజాయిక్రియ విక్రయాలపై లాలూచీలు పడకుండా ఉక్కు పాదం మోపి వాటిని నిర్మూలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు ఈనెల 2.3.4 తేదీలలో మిర్యాలగూడలో జరుగుతున్నాయని సోమవారం మిర్యాలగూడలో ఎన్ఎస్ పి గ్రౌండ్‌లో. జరగనున్న భారీ బహిరంగ సభ మహా ప్రదర్శను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న కోరారు.మండలకేంద్రంలో ఆదివారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, బీవీ రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నారని. చెప్పారు.మండల ప్రజలు, ప్రతి గ్రామం నుండి కార్మికులు, కర్షకులు, రైతులు కూలీలు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పుశ్రవణ్,దండు రవి, ఆమనగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకొండ వేణుగోపాల్‌రావు జయంతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ తిరుమల కొండ వేణుగోపాల్ రావు జయంతి సందర్భంగా ఆదివారం పేదలకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమంనిర్వహించారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో వేణుగోపాలరావు జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలకు చీరలు,పురుషులకు ప్యాంట్ చొక్కాలు సుమారు నాలుగు వందల మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, నవీన్ కుమార్, దుర్గారావు, రాంబాబు, భీమరాజు, బత్తుల వెంకటేశ్వర్లు, శ్రీను, ఈర్ల రాంబాబు, శేఖర్, ఆంజనేయులు, చరణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు వరలక్ష్మీ ఉద్యోగవిరమణ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

28 ఏండ్లుగా వివిధ పాఠశాలల్లో సేవలందించి అడవిదేవులపల్లిలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ సేవలందించి పదవీవిరమణ గౌరు వరలక్ష్మీ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని ఎమ్మెల్సీ గౌరు వరలక్ష్మీ అన్నారు. పదవీ విరమణ సందర్భంగా ఆదివారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో గల ఆమె నివాసంలో ఎమ్మెల్సీ పూలరవీందర్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. వరలక్ష్మీ భర్త శ్రీపతిశ్రీ నివాస్ విద్యావ్యాప్తికి నేతాజి మెమోరియల్ స్కూల్ ద్వారా అనేక మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, కిశోర్‌నాయక్, రంగారెడ్డి, శ్రీనివాస్‌రావు, ఆశోక్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, గోపినాయక్స్, మావిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు, నరసింహనాయక్, అంబటి శ్రీను, వెంకట్, శ్రీను, యాదగిరిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కాశీయాదవ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ, సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం మండలం లావుడి తండా గ్రామానికి చెందిన క్రీస్తు శేషులు మలిగిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి మలిగిరెడ్డి సీతారాములమ్మ ఇటీవలే మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న లావుడితండా ఉద్యోగస్తులు మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. లావుడితండ ఉద్యోగుల సమక్షంలో కుటుంబ సభ్యులకు రూ.70 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతురాలి భర్త తమ గురువు నారాయణరెడ్డి స్థానికంగా ఎంతో మంది విద్యార్థులకు ఉన్నతస్థాయిలో స్థిరపడడానికి సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పడ్డారు. ఇట్టి కార్యక్రమంలో సంఘము అధ్యక్షులు లావుడి జగన్, సంఘము నాయకులు గోవిందు, డిఎల్. రవీందర్, డిఎం డాక్టర్ బాలోజి, సేత్య, హరి, ఉపాధ్యాయులు సైదా, డాక్టర్ నర్సింహమ్మ, సుర, వీర స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

'ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం'

నవతెలంగాణ-చండూరు

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ అరుణ దంపతులు అన్నారు ఆదివారం ఆ స్కూల్‌లో ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం పన్నెండవ నెల నిత్యావసర సరుకులను పంపిణీచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

పల్స భిక్షం వర్ధంతి సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ గిరిల్ల సాయిధ రైతంగా పోరాట యోధుడు తొలితరం విప్లవ కమ్యూనిస్టు పల్సాభిక్షం 19వ వర్ధంతి సభ ఈ నెల 4 న శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలో వర్ధంతి సభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పల్సా భిక్షం చిన్న వయస్సులోనే విప్లవ కమ్యూనిస్ట్ రాజకీయాలను అలవర్చుకున్నాడన్నారు.గ్రామాలలో నిజాం నవాబు రజాకార్ల అరాచకాలను, దొరలు, పటేల్, పట్వారీ, జాగీర్దార్ల దోపిడీని తుద ముట్టించడం కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగే పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మామిడోజు వెంకటేశ్వర్లు,బీవీ.చారి, పిట్టల అనిల్, అంబటి నర్సయ్య, వీరాంజనేయులు పాల్గొన్నారు.

రంజిత్‌కుమార్‌కు ప్రతిష్టాత్మక కర్మవీర్‌చక్ర అవార్డు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన దూగుంట్ల రంజిత్ కుమార్ ప్రతిష్టాత్మకమైన కర్మవీర్ చక్ర అవార్డును నవంబర్ 25 నుండి 27 వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన రెక్స్ కాంక్లేవ్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మరియు గ్లోబల్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డును ఇంటర్నేషనల్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఎన్జీవో ఐ కాంగ్ మరియు ఐక్యరాజ్యసమితి యుఎన్ ఎంపిక చేసి అందిస్తాయన్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. గత 17 సంవత్సరాలుగా స్వతంత్ర సెంటర్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాలు ఇండియన్ ఫ్యూచర్ ఫౌండేషన్ యూత్ ఫర్ బెటర్ ఇండియా అనే సంస్థల ద్వారా పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు అన్నాహజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమ కార్యక్రమంలో పాల్గొని దక్షిణ భారతదేశంలో ఉద్యమాన్ని ప్రజలకు చేరువలోకి తీసుకెళ్లామన్నారు. ప్రజలలో ప్రభావితం చేశామన్నారు. తాను ఇప్పటికే హైదరాబాదులో పబ్లిక్ పాలసీ థింక్ మరియు డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ వంటి సంస్థలను స్థాపించి తమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి పనికి నిర్దిష్టమైన సమయం విధించి సకాలంలో ప్రజలకు సేవలు అందించటానికి ఏర్పాటు చేయబడిన చట్టం పౌర సేవ చట్టమన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఈ చట్టం అమల్లోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశానన్నారు.అమెరికా దేశంలో ఫౌండేషన్ ఫర్ ఎకనామిక్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆక్టన్ యూనివర్సిటీ లీడర్షిప్ ఇన్స్టిట్యూట్ లాంగ్వేజి ఆఫ్ లిబర్టీ వంటి పలు సంస్థలలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు కర్మ వీర చక్ర అవార్డు సమాజంలో ఉన్న నిజమైన హీరోలను సంస్థలను వారు చేసే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను వారి ప్రయాణాన్ని గుర్తించి భవిష్యత్తు తరాల కోసం నిజాయితీగా కృషి చేసిన వారికి మెరుగైన ప్రపంచం రూపొందించిన వారికి ఈ అవార్డులను ప్రకటిస్తారన్నారు ఈ అవార్డుల ఎంపిక కార్యక్రమం ఐకాంగ్ మరియు ఐక్యరాజ్యసమితి యు ఎన్ నిర్వహిస్తుందన్నారు 2011వ సంవత్సరంలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కు ఈ అవార్డు లభించింది అన్నారు సమానత్వం నీతి నిజాయితీ సమగ్రత నిష్పక్షపాతం నిరాడంబరత సేవా కార్యక్రమాలు వంటి లక్షణాలే కర్మ వీర చక్ర అవార్డు ఎంపికకు మార్గదర్శకాలు అన్నారు. డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు ప్రతిష్టాత్మకమైన కర్మ వీర చక్ర అవార్డుకు దూగుంట్ల రంజిత్ కుమార్ ఎంపిక కావడం పట్ల ఆయన మిత్రులు బంధువులు శ్రేయోభిలాషులు పలువురు ఆయనను అభినందించారు.

ముఖ్యమంత్రిని కలిసిన తమ్ముడబోయిన అర్జున్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్ కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన కు ప్రభుత్వం సహకరించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు తమ్మడ బోయిన అర్జున్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగలను ఏర్పాటు చేస్తున్నందుకు అలాగే బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు, గ్రామపంచాయతీ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు ప్రకటించి బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. నామినేటెడ్ పదవులలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని. ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. ఆయన వట్టే జానయ్య ఉన్నారు.

'పోలీస్ కృష్ణయ్య వర్ధంతిని ఆధికారికంగా నిర్వహించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని ఆదివారం పట్టణంలోని బీసీ భవన్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కోకన్వీనర్ దాసరాజు జయరాజు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోల సైదులులు మాట్లాడుతూ ప్రభుత్వం పోలీస్ కృష్ణయ్య జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని, తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో బంటు సైదులు, శిరసనగండ్ల ఈశ్వరచారి, కొంక వెంకన్న, నల్లగంతుల నాగభూషణం, చేగొండి మురళీయాదవ్, సింగు రాంబాబు, వెంకటేశ్వర్లు, యాదిరి, రాజశేఖర్, నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు ఉన్నత పాఠశాలలో గణిత టాలెంట్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు మండల పరిధిలోని అన్ని రకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో విజేతలుగా తెలుగు మీడియంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగడ్డ విద్యార్థులు సీహెచ్ శ్రావ్య, ప్రథమ స్థానం కె సందీప్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంచుకుంటే సులభంగా విజయాలు సాధించవచ్చునని తెలిపారు. అనంతరం వీరిని మెమొంటో ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు, అలవాల మురళి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలమల్లేశ్ మృతి సీపీఐకి తీరని లోటు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్టలో..

సీపీఐ రాష్ట సహాయ కార్యదర్శి నక్కా బాలమల్లేశ్ మరణం సీపీఐకి పేద ప్రజలకు తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేష్‌లు అన్నారు. యాదగిరిగుట్టలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో వారు బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ు మాట్లాడుతూ బాల మల్లేష్ తన చిన్ననాటి నుంచి విద్యార్థి ఏఐఎస్ఎఫ్ సంఘం నుంచి యువజన సంఘం ఏఐవైఎఫ్ నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు ఆయన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారన్నారు.. బాల్యం మొత్తం నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటం చేసిన నాయకుడు,పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన నాయకుడు మృతి చెందడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్ సహాయ కార్యదర్శి పేరబొయిన మహేందర్,మున్సిపల్ కో ఆప్షన్ పేరబోయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, గోరేటి రాములు, గొట్టిపాముల శ్రీనివాస్, కంబాల సాయిమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: సీపీఐ నేత బాలమల్లేశ్ మృతి ఆ పార్టీ తీరనిలోటని జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాలమల్లేష్ చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి గాదెగాని మాణిక్యం, గ్రామశాఖ సహాయ కార్యదర్శి బొలగాని అశోక్,మండల కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేశ్, జివిలికపల్లి పాండు, గణేష్, మరబోయిన దేవరాజు, బీరకాయలమధు, రేగు పాండు, గడ్డం శ్రీను, బి.పోషయ్య, ఎం యాకయ్య, ఎండి గుఫ్సీ, నాంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా 6 నుండి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలను స్థానిక తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకుబ్‌నాయక్ పరిశీలించి, తగు సూచనలు చేశారు.'ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాలు, పునరుత్పదక ఇందన వనరులు' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో మండలవ్యాప్తంగా వంద మంది విద్యార్థులు పాల్గొన్నరని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు.ఈ వ్యాసరచన పోటీలలో జనంపెల్లి గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎన్.ఐశ్వర్య ప్రథమస్థానం, పదవ తరగతి చదువుతున్న బి అలేఖ్య ద్వితీయ స్థానం, స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బీ సాత్విక తృతీయ స్థానానికి ఎంపికై సోమవారం ఉదయం 10.00గంటలకు భువనగిరి జిల్లా కేంద్రంలోని వెన్నెల కాలేజీలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ హరికిషన్, శ్రీనివాసచారి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- కిమ్స్ హాస్పిటల్ వైద్యులచే పరీక్షలు

నవతెలంగాణ-మెళ్లచెరువు



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి (పీఎస్‌ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ వైద్యబృందం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి న్యూరో సర్జన్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, యురాలజిస్ట్, జనరల్ మెడిసిన్ కార్డియాలజిస్ట్ వైద్య విభాగాలు ఈ వైద్య



శిబిరంలో పాల్గొన్నాయి. మేళ్ళ చెరువు పరిసర ప్రాంత ప్రజలు సుమారుగా 425 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేళ్లచెరువు గోవిందరెడ్డి (జెడ్పీటిసి) ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరం అశేష స్పందన లభించింది. ఇలాంటి మెడికల్ క్యాంప్ కార్యక్రమాలు ప్రజలుకు నిర్వహించినందుకు మెళ్ళ చెరువు మండల సబ్ ఇన్స్పెక్టర్ పరమేష్, ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ పొంగులేటి ప్రసాద్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. మండల ప్రాంతాలకు వచ్చి ప్రజల ఆరోగ్య విషయాలు పట్ల తగిన జాగ్రత్తలు వహిస్తున్నటువంటి కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందానికి, క్యాంపుకు విచ్చేసిన పలు గ్రామాల ప్రజలు లిప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా ఈ వైద్య శిబిరంలో ఉచితంగా ఈసీజీ, బీపీ, షుగర్,లి 2 డీకో పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లిఖమ్మం కిమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ భీమ్ రెడ్డి బాబురెడ్డి, వైద్యం సిబ్బంది, కిమ్స్ హాస్పటల్ స్టాప్, మార్కెటింగ్ మేనేజర్ హసన్ షరీఫ్, కాకర్లమూడి అనిల్, ఉపేందర్, పాక రవికుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల స్థితిగతులను మెరుగుపరిచేందుకు కృషి

- మైనార్టీ గురుకుల పాఠశాలనును ఆకస్మికంగా తనిఖీ చేసిన విద్యా కమిషన్ బృందం
- నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించేందుకు విద్యా కమిషన్
- విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేశ్

నవతెలంగాణ-కోదాడరూరల్



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల విద్యాసంస్థల్లోని స్థితిగతులను అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సందర్శిస్తుందని విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఆర్డిఓ సూర్యనారాయణ తో కలిసి పరిశీలించారు. పాఠశాలలో భౌతిక వసతులు తరగతి గదులు విద్యా బోధన విద్యార్థుల్లో ఉన్న ప్రమాణాలు పాఠశాల హాస్టల్ భవనం కిచెన్ రూమ్ డైనింగ్ హాలు భోజనం నాణ్యత మెనూ వివరాలు తదితరా అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు గురుకుల విద్యాసంస్థల్లో స్థితిగతులను అధ్యయనం చేసేందుకు విద్యా కమిషన్ను నిర్దేశించిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థితిగతులను పరిశీలించి వాటిని మెరుగుపరిచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను హాస్టల్ వసతి భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా వేతనాలు పెంచాలని పాఠశాలలోనే కార్మికులు విద్యా కమిషన్కు వినతి పత్రం అందజేశారు. రోజు ఒకే రకమైన పండును ఇస్తున్నారని విద్యార్థులు కమిషన్ సభ్యులకు తెలపగా రోజుకో రకమైన పండును ఇవ్వాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్, సూర్యాపేట విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జనార్దన్, శ్రావణ్, కుమార్, ప్రిన్సిపాల్ ,మాధురి శర్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

అంతర విశ్వావిద్యాలయాల అథ్లెటిక్ పోటీలకు ఎంజీయూ జట్టు ఎంపిక



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అథ్లెటిక్ జట్టును, ఎం జీ యు స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంపిక చేశారు. పురుషులకు, మహిళలకు పదివేల మీటర్లు 800 మీటర్లు, 400, 200, 100 మీటర్లలో, షాట్ పుట్, లాంగ్ జంప్, జావలిన్, డిస్కస్ త్రో అంశాల్లో పోటీలను నిర్వహించారు. పోటీలను ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ , రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్తాఫ్‌హుస్సేన్ మాట్లాడుతూ ఎంజియూకు సకల సౌకర్యాలతో కూడిన క్రీడా ప్రాంగణాలు ఉండడం సదవకాశంగా భావించి విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.రానున్న రోజుల్లో మరిన్ని సదుపాయాలను అందుబాటులోకి తేనున్నట్లు, క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఎంపికైన క్రీడాకారుల తుది జాబితాను సోమవారం ప్రకటించనున్నట్లు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ డాక్టర్ హరీష్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు కోర్డినేటర్ చింత శ్యామ్‌సుందర్, అధ్యాపకులు డా మురళి, డా శ్రీనివాసరెడ్డి, డా రమేష్, పీడీలు నరేష్, స్వప్న, మహేశ్వరి, మహేష్ యాదవ్, అనిల్, వెంకన్న, వాణి పాల్గొన్నారు.

సాంస్కృతిక కళాకారులకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్త పెల్లి ఆనంద్ యాదవ్ సాంస్కృతిక కళాకారుడు కొత్త రామచంద్ర యాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆదివారం అయన మత్స్యాద్రి వేములకొండ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోగా, ఆయన్ను సన్మానించి మాట్లాడారు.తన యొక్క తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వాటర్‌క్యాన్లు పంపిణీ, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న రామచంద్రయాదవ్ అభినందనలు తెలియజేశారు. ఇటీవల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకటయాదవ్ ఆన్లైన్ సమావేశం ఏర్పాటు చేయడం ముఖ్య ఎజెండాగా కులగణన, పేరు చివర యాదవులు చేర్చడం, ఉమ్మడి పది జిల్లాలకు ఇన్చార్జులను నియమించడం, రెండు రోజులు అవగాహన వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేయాలని, పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌గా నియమించబడ్డ యాదవ్‌ను సన్మానించడం గురించి చర్చించడం జరిగిందని, త్వరలో జిల్లా, రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యచరణను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించినట్లు తెలిపారు.

డాక్టరేట్ అందుకున్న జిలకర స్వామికి ఘనసన్మానం

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన జిలుకర స్వామి, లెక్చరర్ న్యూ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఖైరతాబాద్‌లో, జూవాలజీలో పీహెచ్‌డీ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆదివారం మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, స్వామిని శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా మహేంద్రనాథ్, మాట్లాడుతూ స్వామి, డాక్టరేట్ పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో విజయం దిశగా స్వామి, అడుగులు వేయాలన్నారు.వారితో పాటు బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లింగాల అశోక్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

మాలల సింహగర్జనకు తరలిన మాలలు

నవతెలంగాణ-నాంపల్లి

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాదులో ఆదివారం తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగిన మాల సింహగర్జన మహాసభకు నాంపల్లి మండలం నుంచి మాల మహానాడు ఆధ్వర్యంలో మాల సామాజిక వర్గానికి చెందిన వారు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సలువాది రాములు, కోరే యాదయ్య, కోరే సత్తయ్య, కొలుకులపల్లి చెన్నయ్య, ఎంపీటీసీలు కోరే ప్రమీల మురళి, సాలమ్మ, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు సాయిరాం, రాములు, అడ్వకేట్ శ్రీనివాస్, ముత్యాలు, జయరాం, గిరి స్వామి, గిరి, లింగయ్య, కిషన్, ప్రవీణ్, రవి పాల్గొన్నారు.

మునుగోడు: హైదరాబాద్ సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనకు మునుగోడు మండలం నుంచి వివిధ సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు, మాలలు ఆదివారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు..ఈ సందర్భంగా మునుగోడు మండలకేంద్రంలో బస్టాండ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి,బాబాసాహెబ్ అంబేద్కర్‌కు గజమాలవేసి నివాళులర్పించి, బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

రద్దీగా యాదాద్రి దేవాలయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.ఉదయం ఐదు గంటల నుండి సత్యనారాయణ స్వామి వ్రతాలు ప్రారంభమయ్యాయి.భక్తిశ్రద్ధలతో భక్తులు వ్రతాలు నిర్వహించారు. వ్రతాల అనంతరం భక్తులు గుట్ట ఆలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం బయట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విష్ణుపుష్కర్‌ను శివాలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేపట్టారు. భక్తుల ద్వారా యాదాద్రి ఆలయానికి రూ.56,71, 426 ఆదాయం సమకూరింది.స్వామి వారికి 1400మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. దర్శనానంతరం ప్రసాదం కొనుగోలుకు కూడా భక్తులు బారులు తీరారు.కొండ కింద గోశాల తులసివనంలోభక్తుల సందడి కనిపించింది.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామ మాజీ సర్పంచ్ భిక్షపతి తల్లి వృద్ధాప్యంతో ఆదివారం మరణించగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొలనుకొండ మాజీ ఎంపీటీసీ బాకీ ఆనందం, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలకు విస్తరిస్తున్న హుక్కా

- మత్తుకు బానిసలవుతున్న యువత
- నేరాలు సంఖ్య పెరిగే అవకాశం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో ఒకవైపు డ్రగ్స్ ఉత్పత్తులు అమ్మకాలు జరుగుతున్నాయి.మరోవైపు యువత మత్తుకు బానిసవుతుంది.డ్రగ్స్‌తో పాటు గ్రామాలకు హుక్క సంస్కృతి అంటుకుంటుంది.హుక్కాను నిషేధించాలని యువత తల్లిదండ్రులు నుండి పెద్దఎత్తున డిమాండ్ చేస్తున్నారు.గతంలో హైదరాబాద్కే పరిమితమైన ఈ ఒక్క గ్రామాలకు రావడంతో యువత అటువైపు ప్రయాణిస్తుంది.హైదరాబాదు నుండి అత్యంత ఖరీదు తో పాటు,అతి తక్కువ ధరకు దొరికే హుక్కా స్మోక్ చాంబర్లను కొనుగోలు చేస్తున్నారు.

హుక్కా అంటే ఏమిటి?

గోజా అని పిలువబడే హుక్కా, ఒకప్పుడు బాలీవుడ్ సినిమాల్లో మాత్రమే కనిపించేది. హైదరాబాద్ నవాబులు స్టేటస్ సింబల్‌గా చెప్పుకునేవారు. చెడిపోయిన నవాబులు, నాచ్ అమ్మాయిల యజమానులు దీన్ని పఫ్ చేస్తుండేవారు.నేడు, ఈ పురాతన సంప్రదాయం యువత కాఫీ షాప్‌లు లేదా హుక్కా బార్‌ల వద్ద విశ్రాంతి తీసుకోవడానికి ఒక అధునాతన అభిరుచిగా తిరిగి వచ్చింది.అయితే, ఈ సంప్రదాయం చాలా సంవత్సరాలుగా ఉంది. వాస్తవానికి, అనేక ఆసియా సంస్కృతులలో ఇది ఒక భాగం, ఇది ఆరోగ్య సమస్యలను కలిగి ఉందని మనం తెలుసుకోవాలి.

హుక్కా సంస్కృతి

హైదరాబాదులో హుక్క వాడకం గతంలో ఉన్నప్పటికీ ఇతర గ్రామీణ ప్రాంతాల్లో దాని ఊసే ఉండేది కాదు. విదేశీతో పాటు గోవా సంస్కృతి హైదరాబాదుకు వచ్చిన తర్వాత ఇక్కడ పెద్ద ఎత్తున షాపులు ఏర్పాటు చేయడంతో వాటి వాడకం పెరిగిపోయింది. హుక్కా కేంద్రాల వల్ల నేరాల నమోదు సంఖ్య పెరిగిందని పోలీసు విభాగం పేర్కొంటుంది. ఖర్చు జరిగే వివాదాలు హుక్కాకు కేంద్రాలుగా మారడంతో దీన్ని నిషేధించాలని పలువురు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

హుక్కా యొక్క అనాటమీ

హుక్కా స్మోక్ చాంబర్‌కు అనుసంధానించబడిన నీటిపైపును కలిగి ఉంటుంది. హుక్కాలో ఉపయోగించే పొగాకు ప్రత్యేకంగా తయారు చేయబడింది, దీని వలన పొగనీటిలో సులభంగా ప్రవహిస్తుంది. చాలా మంది యువకులు తమ ఫ్రూటీ ఫ్లేవర్ల కోసం హుక్కా తాగుతారు.హుక్కాలో పొగాకు ఉండదనే భావనలో ఉంటారు. ఇది నిజానికి, నిజం కాదు. చాలా ఆధునిక హుక్కా ఫల సువాసనతో వచ్చినప్పటికీ, పొగాకు కూడా ఉపయోగించబడుతుంది.పొగాకు యొక్క ఇతర రూపాల మాదిరిగానే దుష్ప్రభావాలనూ కలిగి ఉంటుంది. యూత్ ను ఆకర్షించడానికి వివిధ రకాల ఫ్లేవర్స్ వాడుతున్నారు. కోట్ల రూపాయలను ఆర్జిస్తున్నారు.

హుక్కా ధూమపానం యొక్క చెడు ప్రభావాలు

గుండె జబ్బులు,



ఇతర వ్యాధులకు కారణమయ్యే అనేక విషపూరిత పదార్థాలు ఉన్నాయి. హుక్కాలో ఉంటే, హుక్కా పీల్చే వారితో పాటు అక్కడ ఉన్న వారికి కూడా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది. ధూమపానం చేసే వ్యక్తి సిగరెట్ తాగేటప్పుడు కంటే ఎక్కువ కాలం పాటు ఎక్కువ పొగకు బహిర్గతం కావచ్చు.హుక్కా సాధారణంగా సాధారణ సిగరెట్‌ల కంటే ఎక్కువసేపు తాగుతారు. సిగరెట్ తాగేవారు సాధారణంగా 8 నుండి 12, 40-75 ఎం. ఎల్, పఫ్స్ 5 -7 నిమిషాలలో తీసుకుంటారు.0.5 నుండి 0.6 లీటర్ల పొగను పీల్చుకుంటారు. దీనికి విరుద్ధంగా, హుక్కా స్మోకింగ్ సెషన్‌లు 20-80 నిమిషాలు ఉంటాయి, ఆ సమయంలో ధూమపానం చేసేవారు 50-200 పఫ్‌లు తీసుకోవచ్చు.ఇవి ఒక్కొక్కటి 0.15 నుండి 1 లీటర్ల పొగ వరకు ఉంటాయి. హుక్కా తారు, కార్బన్ మోనాక్సైడ్, భారీ లోహాలు వంటి అనేక విషపూరిత సమ్మేళనాలను పీల్చడానికి దారితీస్తుంది. పొగాకు పేరు మీద అనేక మత్తు పదార్థాలు హుక్కా ద్వారా పీల్చుతున్నారు. ఇది పెద్ద క్యాన్సర్ ప్రమాదాన్ని కలిగిస్తుంది. హుక్కాలో ఫిల్టర్ లేదు. హుక్కాలోని నీరు ప్రాణాంతకమైన పొగాకు పదార్థాలను ఫిల్టర్ చేయదు. హుక్కా అందించే మరో ఆరోగ్య ప్రమాదం. దాని పైపులు మరియు గిన్నెల రూపంలో ఉంటుంది. ఇవి సాధారణంగా ఎక్కువ కాలం పాటు శుభ్రపరచబడనందున, వినియోగదారులలో అంటు వ్యాధుల వ్యాప్తికి ఇవి కేంద్రంగా మారాయి. యువకులలో ఊపిరితిత్తులు లేదా నోటివ్యాధులు, గుండెజబ్బులు, ఇతర క్లిష్టమైన అనారోగ్యాలను కూడా కలిగిస్తుంది. అధ్వాన్నంగా, ఇది ధూమపానం చేయని వ్యక్తి నికోటిన్‌కు బానిసయ్యేలా చేస్తుంది.

సిగరెట్ల కంటే హుక్కా సురక్షితమేనా?

సిగరెట్ల కంటే హుక్కా సురక్షితమైనవని.వాటి జనాదరణకు దారితీసే అతిపెద్ద అపోహల్లో ఒకటి. హుక్కా సిగరెట్ల కంటే ప్రమాదకరమైనవి లేదా చాలా హానికరం. దీర్ఘకాలం (సాధారణంగా 40 నిమిషాలు) అలాగే ఏ ఫిల్టర్ లేకపోవడం వల్ల వాటిని అత్యంత సురక్షితం కాదు. కాబట్టి మీరు పొగాకుకు దూరంగా ఉండాలనుకుంటే, మీరు తప్పక, హుక్కాకు దూరంగా ఉండండి. హుక్కా ధూమపానం సురక్షితమైనదని మరియు సిగరెట్ తాగడానికి సామాజిక ప్రత్యామ్నాయమని చాలా మంది ప్రజలు విశ్వసిస్తున్నప్పటికీ, ఇది ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలను అందించదు మరియు అనేక ముఖ్యమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. అదనంగా, హుక్కా ధూమపానం సెకండ్ హ్యాండ్ పొగను పీల్చే ప్రమాదం ఇతర వ్యక్తులను కలిగిస్తుంది., హుక్కా విషపూరితమైన ఆరోగ్య ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని పూర్తిగా నివారించడం సురక్షితం. హుక్కాపై చట్టాలు లేకపోవడం. హుక్కా సేవించడంపై ప్రభుత్వపరంగా చట్టపరంగా పూర్తిస్థాయిన నిబంధన లేకపోవడంతో హుక్కా వాడకపై కఠినమైన కేసులు నమోదు కావడం లేదు. ఒకవేళ కేసులు నమోదైన పాత తీర్పులను వాడుకొని చట్టంలోని లోసుగులను ఆధారంగా చేసుకుని బయటకు వస్తున్నారు. ఉన్నతన్యాయస్థానం ఈ కేసులు ఉన్నాయి వాటిని బ్యాచ్ మ్యాటర్స్ కిందికి తీసుకొచ్చారు. దీనిపై కోర్టులో వాదోపవాదాలు జరుగుతున్నాయి.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుండాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల లో భాగంగా మొదటి ఆదివారం వేదిరే రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) భూదాన్ పోచంపల్లి లో విద్యా శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పునరుత్పాదక వనరులు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు.వ్యాసరచన పోటీలలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన వారికి కలెక్టర్ హనుమంతరావు సర్టిఫికెట్లు అందజేశారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు చేశారు.వార్షిక పరీక్షలలో మంచిమార్కులు పొందాలని కోరారు. మంచిగా చదువుకుంటే ఉన్నత స్థానాలకు వెళ్ళవచ్చని కలెక్టర్ హితబోధ చేశారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలన్నారు.మండలంలో క్విజ్ పోటీలు నిర్వహించాలని మండల విద్యాధికారికి కోరారు.కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ గణితంకు సంబంధించిన ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు.విద్యార్థులు ఇచ్చిన సమాధానాలకు సంతృప్తి చెందారు.ప్రభుత్వ సంస్థ వసతిగృహాల్లో పాఠశాలలో ఆసుపత్రిలో అంగన్వాడీ కేంద్రాలు అందజేయబడుచున్న భోజనాలను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేందుకు ఆహార సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వసతిగృహాల్లో పాఠశాల మధ్యాహ్న భోజనం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో రోగులకు అందజేసే భోజనాలను, అంగన్వాడీలు గర్భిణులకు,బాలింతలకు ఇచ్చే భోజనాలు ఆకస్మికంగా తనిఖీలు చేసి చక్కదిద్దుకై కమిటీలు నియమకం చేస్తున్నట్లు తెలిపారు 670 మంది అధికారులను ఫుడ్ సేఫ్టీ కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. నేటి నుండి ఈ నెల 9వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఎనిమిది తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి మండలం, జిల్లా వారీగా ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు.జిల్లాలో ఇంటింటి సర్వే 97 శాతం పూర్తయ్యిందన్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు దగ్గర పడ్డాయని, తుర్కపల్లి చోట్ల ఆలస్యంగా వచ్చినందున కొనుగోలు జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలో జిల్లా మూడో స్థానంలో నిలిచిందన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం రైతు ఖాతాలో రూ.370 కోట్ల జమ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేందర్ రెడ్డి,మండల విద్యాధికారి ప్రభాకర్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మనోహర్, కర్నాకర్, ఉపాధ్యాయులు,మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఉత్తమ జాతీయ అవార్డు



నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ ముద్దం సత్తెమ్మ మారయ్య గౌడ్‌కు ఆదివారం హైదరాబాద్‌లో జాతీయ బహుజన సాహిత్య అకాడమీలో అంతర్జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డును అందుకున్నారు. గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైనప్పటినుండి వారి కుమారుడు ముద్దం రవీందర్ గౌడ్ సహకారంతో గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలు, సర్పంచిగా ఎన్నికైనప్పటినుండి 5 సంవత్సరాల గౌరవ వేతనాన్ని గ్రామ మౌలిక సదుపాయాల కోసం స్వచ్ఛందంగా గ్రామ అభివృద్ధి కోసం ఉపయోగించినందుకు గాను, తన సొంత ఖర్చులతో పాఠశాలకు, దేవాలయాల నిర్మాణాలకు ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క సామాజిక కార్యక్రమం చేసేవారని పలువురు గ్రామ ప్రజలు అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వారు వారి సేవను గుర్తించి యొక్క అవార్డును అందజేశారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవన నిర్మాణం చేపట్టి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, ఎల్ఈడి లైట్లు, పల్లె ప్రకృతి వనం,స్మశాన వాటిక, బృహత్ పల్లె ప్రకృతి వనం, నర్సరీ, న్యూట్రిషన్ పార్క్ మరియు ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిని సమయానికి గ్రామస్తులు తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ప్రతి పనిని ఎంతో చిత్తశుద్ధితో చేయడం జరిగింది అలాగే గ్రామస్తుల సహకారం తీసుకొని దేవాలయాల ముందు సిసి రోడ్ల నిర్మాణాలు, దైవ కార్యక్రమాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను బహుజన సాహిత్య అకాడమీ వారు తను చేసిన సేవలను గుర్తించి ఈ జాతీయ పురస్కారాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ గ్రామ పెద్దలు పోతగోని రామస్వామి గౌడ్ కాంగ్రెస్ యువజన నాయకులు శిరసావాడ జగన్ గారు అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

బాలుర వసతిగృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లావ్యాప్తంగా బాలుర వసతిగృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఏఎస్‌సీడీఓ డి.వసంతకుమారి అన్నారు.ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కలెక్టర్ హనుమంతరావు శనివారం హాస్టల్‌లో తనిఖీ చేసిన నేపథ్యంలో ఆదివారం ఎస్సెస్సీ బాలుర వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి సహపక్తి భోజనం చేశారు.అంతకుముందు వసతిగృహం పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులను తరగతుల వారిగా పేరుపేరున అకాడమీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు.చదువులలో రాణించి, పాఠశాలలో,వసతిగృహంలో తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.పదవతరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించేందుకు పలు సూచనలు చేశారు. పదవ తరగతిలో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ర్యాంకులు సాధించేలా విద్యపై పట్టు సాధించాలన్నారు.పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు వివరించారు. ఈ



కార్యక్రమంలో వసతి గృహం హెచ్‌డబ్ల్యుఓ, ఆనంద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం పరితపించిన నాయకుడు నర్సింహయ్య

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రతాపించిన గొప్ప నాయకుడు నోముల నరసింహయ్య అని పలువురు నాయకులు పేర్కొన్నారు ఆదివారం మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య 4వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మెయిన్‌సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నాయకులు గాదగోని కొండయ్య, మర్రి వెంకటయ్య, ఒంటెపాక వెంకటేశ్వర్లు, ఆకుల భాస్కర్, దాసరి వీరార్జున్‌రెడ్డి, గుండగోని వెంకన్న, కొండ మట్టయ్య, పి.లింగయ్య, నగేష్, బాలు, యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రస్తుత ప్రభుత్వం యాద వులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని యాదవ విద్యా వంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ పేర్కొ న్నారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలో బొల్లం సత్తయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన యాదవ విద్యావంతుల వేదిక నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాదవ జాతి తన బలమైన వాదన వినిపిస్తూ బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం నియోజకవర్గస్థాయిలో అన్ని మండల కమిటీలను నియమించి నియామకపత్రాలను అందజేశారు. నకిరేకల్ మండల అధ్యక్షులుగా యేషబోయిన పండుయాదవ్, కార్యదర్శిగా గుడిపాటిరాజు, కేతేపల్లి మండల అధ్యక్షులుగా నూకమల్లేష్, కార్యదర్శిగా వీరబోయిన గురుస్వామి యాదవ్, కట్టంగూరు మండల అధ్యక్షులుగా ముక్కామల శేఖర్‌యాదవ్, కార్యదర్శిగా సుంకరబోయిన వెంకన్నయాదవ్, నార్కట్‌పల్లి అధ్యక్షులుగా తరాల శ్రీశైలంయాదవ్, కార్యదర్శిగా మల్లేష్ యాదవ్, చిట్యాల అధ్యక్షులుగా ఎదుల్ల మల్లేష్‌యాదవ్, కార్యదర్శిగా సాగర్ల నాగరాజు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా ఏర్పుల లలింగయ్యయాదవ్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో నోముల సైదులుయాదవ్, నోముల శేషయాదవ్, కొమ్మనబోయినసైదులు యాదవ్ పాల్గొన్నారు.

హామీలకు పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితమైందని ఆరు గ్యారంటీలో అమలులో విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆరోపించారు.ఆదివారం మండల ంలోని తిమ్మాపూర్,ప్యారారం,చీకటి మామిడి,ే కకేతండా, చౌదర్ పల్లి, మర్యాల గ్రామాల్లో బైకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిమ్ముల రవీందర్‌రెడ్డి,యాత్ర జిల్లా సహా ప్రముఖ్‌ఏలీ చంద్రశేఖర్,జిలా కార్యదర్శి వేముల నరేష్ ,మాజీ మండల అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్, గుండ్ల గోపాల్ గౌడ్, నాయకులు ఈశ్వర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి బీమారి రాజు, నర్సింహారెడ్డి, గుర్రం ప్రవీణ్‌రెడ్డి, రామిడి బాలకృష్ణారెడ్డి ,బీజేవైఎం అధ్యక్షుడు వినోద్, సోషల్ మీడియా ఆలేరు కన్వీనర్ నరేష్ చారి, మండల కన్వీనర్ నరేష్‌నాయక్, జూపల్లి సాయి, కుమార్ ,తల్లా బాలరాజుగౌడ్,చాంద్‌పాషా, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.శాశ్వత బియ్యం దాత కొల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మెన్ పుల్లూరు నాగభూషణం చిన్న కుమారుడు ఎస్ వి బిల్డర్స్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు ప్రకటించి అందజేశారు.ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు కృతజ్ఞతలు చెప్పారుఈ కార్యక్రమంలో నంగునూరు రాజేశ్వర్ , మార్త జగదీశ్వర్, బుడమ సత్యనారాయణ, పూసునాలాాయి, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్‌కుమార్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్ర శేఖర్ , మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీను, నాళ్ల శేఖర్, ములుగు సోమలింగం, ఇమ్మడినర్సింలు, సింగారం పెంటయ్య, బెజుగం శ్రీనివాసులు ఇమ్మడి శ్రీనివాసులు, నంగునూరు కృష్ణయ్య, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దర్జాగా ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

- జేసీబీతో చదును చేస్తున్న అక్రమార్కులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం పరిధిలోని అవంతిపురం గ్రామంలోని జంగాల కాలనీ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి, అటవీ భూమిని కాజేసేందుకు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జేసీబీ సహాయంతో చదును చేయడం ప్రారంభించారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ దృష్టికి తీసుకువెళ్లగా తహసీల్దార్ హరిబాబు ఆదేశాల మేరకు ఆర్ఐ సత్యనారాయణ భూ అక్రమణ ప్రదేశానికి వెళ్లి పరిశీలించగా అక్కడ జేసీబీ భూమిని చదును చేస్తుండడంతో పనులను నిలిపివేశారు. కాగా ఆక్రమణ చేస్తున్న వ్యక్తులు తమ వద్ద భూమికి సంబంధించిన పట్టా కాగితాలు ఉన్నాయని తెలిపారు దీంతో ఆర్ఐ సత్యనారాయణ ఏమైనా కాగితాలు ఉంటే తాసిల్దార్ వద్దకు వచ్చి చూపించిన తర్వాతనే పనులు చేయాలని పనులు ప్రారంభిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కాగా ఈ గుట్ట ప్రాంతంలో సుమారు నాలుగెకరాల వరకు ప్రభుత్వ భూమి అటవీ భూములు ఉన్నట్లుగా గ్రామస్తులు పేర్కొంటున్నారు ఈ భూమిని మొత్తం కాజేసేందుకే అక్రమణాల పర్వానికి తెర లేపినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ అధికారులు అటవీ భూములను కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

భారీగా తరలిన మాలమహానాడు సభ్యులు

నవతెలంగాణ-చింతపల్లి

హైదరాబాదులో జరిగే మాలల సింహగర్జన మహాసభకు మాల మహానాడు సభ్యులు చింతపల్లి మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. హైదరాబాద్‌కు బయలుదేరుతుండగా చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలను వేశారు.వారి వెంట మాల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ కన్వీనర్ గాదరి జంగయ్య రాష్ట్ర కన్వీనర్ నల్లవల్లి సంజీవ, గంటల ఆంజనేయులు, రఘునంద సభ్యులు ఉన్నారు.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NALGONDA
Dispute No. 192 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryalaguda, Rep.by its Foreman / Branch Manager
.. Disputant

A N D

N.Venkanna & others
...Opponents.

To,
01. Mr.Nagapelli Venkanna S/o Yadagiri, Age:39 Years, Occ:SGT, O/o. MPPS,Anjanpally village of Tripuraram mandal, R/o H.No.7-1073/1, Bangarugadda, Miryalaguda of Nalgonda District.
02. Mr.Poreddy Shyam Sunder Reddy S/o Venkat Reddy, Age:48 Years, Occ:SGT, MPPS Kampalapally village of Tripuraram mandal R/o H.No.7-1073/1, Bangarugadda, Miryalaguda of Nalgonda District.
03. Mr.Jadupupathi Harish S/o Narayana, Age:42 Years, Occ: SGT, MPPS,Valya Thanda, Miryalaguda mandal R/o H.No.5-201, Shabu Nagar, Miryalaguda of Nalgonda District.
04. Mr.Jellapalli Veeraiah S/o Saidulu, Age:44 years, Occ:SGT,MP UPS Gajalapuram, Tripuraram mandal R/o H.No.7-373, Bhagya Nagar Colony, Miryalaguda of Nalgonda District.

Whereas the above named disputant filed the above dispute for Rs.87,853-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 22-01-2025 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator

Sd/-
Dy.Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.

BEFORE THE HON'BLE DY.REGISTRAROF CHITS/ ARBITRATOR AT NALGONDA
Dispute No. 353 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryalaguda, Rep.by its Foreman / Branch Manager
.. Disputant

A N D

N.Venkanna & others
...Opponents.

To,
01. Mr.Nagapalli Venkanna, S/o.N.yadagiri, Age:39 years, Occ:S.G.T, M.P.P.S., Anjanapalli (v), Tripuraram (m), Nalgonda Dist. R/o/ Flat.No.402, Harivillu Apartments, Santosh Nagar, Miryalaguda, Nalgonda Dist.
O2. Mr.Rapolu Naveen, S/o.R.Suryanarayana, Age:43 years, Occ:S.G.T. M.P.P.S. Shakapuram (v), Nidamanoor (m), Nalgonda Dist. R/o New House, Beside Chaitanya Function Hall, Halia of Nalgonda Dist
03. Mr.Jadupathi Harish, S/o.J.Narayana, Age:42 years, Occ:S.G.T. M.P.P.S. Valya Thanda, Miryalaguda (m), Nalgonda Dist. R/o. H.No.5-201, Shabu Nagar, Miryalalguda (Town), Nalgonda Dist.
04. Mr.Jallapalli Veeraiah, S/o.J.Saidulu, Age:44 years, Occ:S.G.T. M.P.U.P.S., Alawala of Anumula (m), Nalgonda Dist. R/o. H.No.7-373, Bhagyanagar Colony, Miryalaguda (Town), Nalgonda Dist.

Whereas the above named disputant filed the above dispute for Rs.1,20,353-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 22-01-2025 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator

Sd/-
Dy.Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NALGONDA
Dispute No. 193 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryalaguda, Rep.by its Foreman / Branch Manager
.. Disputant

A N D

G.Ramaiah & others
...Opponents.

To,
01. Mr.Gotte Ramaiah S/o Saidaiah, Age:56 years, Occ:M/s.Jyothi Ladies Emporium, Main Road, Tripuraram, R/o H.No.3-82, Main Road, Tripuraram town and mandal of Nalgonda Distrct.
02. Mr.Kandukuri Jithendar S/o Narsimhulu, Age:51 Years, Occ:Jr.Asst. O/o E.E.NSC Division, Miryalaguda, R/o H.No.4-224, Sagar Road, Tripuraram town and mandal of Nalgonda District.
03. Mr.Ramavath Gangya S/o Parshya, Age:50 Years, Occ:Jr.Asst. ZPHS,Neelaigudem village of Tripuraram mandal, R/o H.No.5-75, Water Tank Thanda, Miryalaguda of Nalgonda District.
4. Mr.Kethavath Saida S/o Ramla, Age;49 Years, Occ:School Asst.ZPHS, Kolanupaka of Aler Mandal of Yadadri Bhongir District. R/o H.No.28-1039, near Water Tank, Vidya Nagar, Miryalaguda of Nalgonda District.
05. Mr.Jala Saidulu S/o Sriramulu, Age:41 Years, Occ:Prop: Sai Fashions, Opp: Bus Stand, Miryalguda, R/o H.No.1-28, Regulagadda village of Nidmanoor Mandal of Nalgonda District.

Whereas the above named disputant filed the above dispute for Rs.4,52,570-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 22-01-2025 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator

Sd/-
Dy.Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NALGONDA
Dispute No. 354 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryalaguda, Rep.by its Foreman / Branch Manager
.. Disputant

A N D

K.Shekar & others
...Opponents.

To,
01. Mr.Kathi Shekar, S/o.K.Abbaiah, Age:48 years, Occ:Business, Prop:M/s.Sri Sai Bargavi Kirana & Gen. Stores Old Bustand Suryapet. R/o. H.No.1-4-249/102/1/B/19/9, Balaji Nagar, Suryapet (Town & Dist).
O2. Mr.Narsinga Venkanna, S/o.N.Peda Ramulu, Age: 56 Years, Occ:Business, LIC Agent, R/o.H.No.8-20/2, Opp:Z.P.H.S., Jajireddy Gudem (m), Suryapet Dist.
03. Mr.Karingula Lavakusha, S/o.K.Yellaiah, Age:37 years, Occ:Business, TERITORY MGR PRISM GROUP SCIENCE (P) LTD & Property Holder, Miryalaguda. R/o. Sy.No.962, Block No.7, Bangarugadda, Miryalaguda (Town), Nalgonda Dist.
04. Mr. Mekala Nagaraju, S/o.M.Mallaiah, Age:46 years, Occ:Property Holder, R/o. Sy.No.74, Plot No.07, Chaitanya Nagar, Miryalaguda (Town), Nalgonda Dist..
05. Mr.Devireddy Janardhan Reddy, S/o.D.Appa Reddy, Age:51years, Occ: Business, Prop: Sree Vaishnavi Agencies, Main Road, Tadakamalla (v), Miryalaguda (m), Nalgonda Dist. R/o. H.No,28-1048/3, Vidya Nagar, Miryalaguda (Town), Nalgonda Dist.
06. Mrs.Devireddy Jyothi, W/o.D.Janardhan Reddy, Age:41 years, Occ:Property Holder, R/o. H.No.28-1048/3, Vidya Nagar, Miryalguda (Town), Nalgonda Dist.

Whereas the above named disputant filed the above dispute for Rs.3,83,004-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/ Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 22-01-2025 at 11-00 A.M. asto show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator

Sd/-
Dy.Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.